ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
బాపట్ల జిల్లా వార్తలు
5
శనివారం 5 ఏప్రిల్ 2025





పెదరావూరు లేఅవుట్‌లో ఆగిపోయిన ఇళ్లు

కోట్లు కొట్టేసినా.. కేసులతో సరి

మంత్రి ఆదేశించినా.. చర్యలు లేవు

మా డబ్బు పోయింది.. ఇల్లూ సమకూరలేదు.. అధికారులు పట్టించుకోవడం లేదు.. అంటూ పలువురు లబ్ధిదారులు మంత్రి మనోహర్ ఎదుట మొరపెట్టుకున్నారు. ఈ దోపిడీ విషయం తెలుసుకున్న మంత్రి వెంటనే కాంట్రాక్టర్లపై చర్యలకు ఆదేశించారు. అయినా ఇంతవరకు లబ్ధిదారులకు డబ్బూ రాలేదు.. వైసీపీ ముసుగులోకి కాంట్రాక్టర్లపై చర్య లూ లేవు. ఇప్పటికీ లబ్ధిదారులు అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.

ఇంటి కల నెరవేరలేదు.. అప్పులకు వడ్డీలు కట్టుకుంటూ.. పేదలు ఇబ్బందులు పడుతున్నారు. వారి నుంచి రూ.కోట్లు కొట్టేసిన తిమింగలాలు ఏళ్లుగా తప్పించుకు తిరుగుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాల పేరిట గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో లబ్ధిదారుల నుంచి రూ.వేలల్లో దోచేశారు. ఇల్లు వస్తోందనే ఆశతో పేదలు అప్పులు చేసి మరీ నగదు తెచ్చి సంబంధిత కాంట్రాక్టర్‌కు అందజేశారు. అధికారులే లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేసి మరీ కాంట్రాక్టర్ల ముసుగేసుకున్న వైసీపీ తిమింగలాలకు అడ్వాన్స్‌ల రూపంలో రూ.కోట్లు కట్టబెట్టారు. అయితే వారు ఇళ్ల నిర్మాణాలు చేయక పోయినా.. అప్పట్లో అధికారులు పట్టించుకోలేదు. ప్రభుత్వం మారింది ఇప్పటికైనా తమ ఇబ్బందులు తొలుగుతాయని లబ్ధిదారులు ఆశించగా అధికారులు కేసులతో సరిపెట్టారు. నెలలు గడుస్తున్నా రూ.కోట్లు కోట్టేసిన వారిపై కనీస చర్యలు లేకపోవడంపై లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం నగదు రికవరీ చేసి ఇవ్వాలని వేడుకుంటున్నా పట్టించుకునే వారే లేరు.

- నెలలు గడుస్తున్నా పోలీసుల దాగుడుమూతలు
- వైసీపీ హయాంలో అడ్వాన్స్‌ల పేరుతో నిలువు దోపిడీ
- డబ్బు పోయి.. ఇళ్ల నిర్మాణం జరగక లబ్ధిదారుల లబోదిబో
- కాంట్రాక్టర్ల ముసుగులో పేదలను దోచేసిన వైసీపీ తిమింగలాలు

తెనాలి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలోని జగనన్న కాలనీల్లోని లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలకు వైసీపీ ముసుగులో పలువురు నేతలు కాంట్రాక్టర్ల అవతారం ఎత్తారు. వీరికి అధికారులు సహకరించారు. దీంతో వాటాలేసుకుని మరీ లబ్ధిదారుల నుంచి వసూలు చేసిన సొమ్ములతో పాటు ప్రభుత్వం నుంచి విడుదలైన నిధులను మింగేశారు. నిర్మాణాలకు ప్రభుత్వం అందించిన సిమెంట్, ఇనుము, ఇసుకనూ అమ్మేసుకున్నారు. ఇంటి నిర్మాణం కోసం కేంద్రం ఇస్తున్న నిధులు సరిపోకపోవడం, రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇవ్వకపోవడంతో పలువురు లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలకు ముందుకు రాలేదు. అదే సమయంలో ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలపై ఒత్తిడి పెంచింది. ఈ క్రమంలో రూ.35 వేల నుంచి రూ.50 వేల చొ ప్పున చెల్లి స్తే ఇల్లు పటిష్ఠంగా నిర్మించి ఇ ప్పిస్తామని అధికారులు లబ్ధి దారు లకు ఎర వేసి ఆ మేరకు నగదు వసూలు చేశారు. మరికొందరికి డ్వాక్రా కింద రుణాలు ఇప్పించి మంజూరైన మొత్తాన్ని లబ్ధిదారుల చేతికి ఇవ్వకుండా హౌసింగ్, మెప్మా అధికారులే నేరుగా కాంట్రాక్టర్లకు అప్పగించేశారు. ఇలా ఒక్క తెనాలి ప్రాంతం లోనే లబ్ధిదారుల నుంచి రూ.8.7 కోట్లు వసూలు చేశారు. ఇందులో కేవలం రూ.3.5 కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చేశారని, మిగిలిన రూ.5.2 కోట్లు జాయింట్ ఖాతాలో ఉండాల్సి ఉంటే, దానిలోనూ కొంత మొత్తం పక్కదారి పట్టిందని అప్పట్లో వార్తలు గుప్పుమన్నాయి. అయినా అధికారులు మాత్రం వాటి లెక్కలు వెల్లడించడం కానీ, దానిపై స్పందించడంకానీ లేదు. ఈ పరిస్థితుల్లో మూడు నెలల క్రితం కొందరు లబ్ధిదారులు తెనాలిలో ఐదుగురు కాంట్రాక్టర్లపై కేసులు పెట్టారు. అయినా పోలీసులు ఇప్పటికీ ఒక్కరిపై కూడా చర్య తీసుకోలేదు. తాజాగా మంత్రి జగనన్న కాలనీల్లో దోపిడీపైనా సీరియస్ అయినట్టు సమాచారం. పైగా వారు పెట్టిన కేసుల వల్ల ఫలితం ఉండదని, కాంట్రాక్టర్లను అరెస్టు చేసి కోర్టుకు పెట్టినా కేసులు నిలబడవంటూ పోలీసులే నేతలకు, లబ్ధిదారులకు చెప్పి తప్పించుకుంటున్న పరిస్థితి.

అధికారులపై అనుమానాలు..

అడ్వాన్సుల పేరుతో నగదు తీసుకున్న వైసీపీ ముసుగులోని కాంట్రాక్టర్లు కొన్ని చోట్ల తూతూ మంత్రంగా.. మరికొన్ని చోట్ల పునాదులతో ఇళ్ల నిర్మాణాలను సరిపెట్టారు. అయినా అప్పట్లో అధికారులు పట్టించు కోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో చివరకు కొందరు పోలీసులనూ ఆశ్రయించారు. వారు కేసులు పెట్టడంతో సరిపెట్టారు. వైసీపీ సర్కారు ఉన్నప్పుడు అధికారులు ఆ తిమింగలాలపై చర్యలకు భయపడ్డారంటే ఓకే. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా ఇంకా మీనమేషాలు లెక్కపెడుతుండటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంట్రాక్టర్లకు డబ్బు పంచిన హౌసింగ్, మెప్మా అధికారులకూ వాటేలేమైనా అందాయా అన్నఅనుమానాలు కూడా పలువురు వ్యక్తం చేస్తున్నారు.

అప్పనంగా దోచేసిన పేదల సొమ్ము

పొన్నూరు, బాపట్ల, మంగళగిరి, తాడేపల్లి, రేపల్లె మున్సిపాలిటీల పరిధిలోనూ రూ.7.5 కోట్ల వరకు వసూలయ్యాయని, వీటిలోనూ రూ.2 కోట్ల మేర కాంట్రాక్టర్ల ముసుగులో పక్కకు వెళ్లాయని అప్పట్లో తేలింది. అధికారులు ఏ లెక్కల ప్రకారం కాంట్రాక్టర్లకు (మిగతా 8వ పేజీలో)



విత్తన భారం రూ.2.91 కోట్లు

- పెరిగిన పత్తి విత్తనాల ధర
- ప్రోత్సాహం కరువు.. పడిపోతున్న సాగు
- సాగును బతికించుకోవాలంటున్న శాస్త్రవేత్తలు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

పత్తి సాగు నానాటికీ భారమవుతోంది.. ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం కరవవుతోంది.. రైతుల్లోనూ ఆసక్తి తగ్గుతోంది.. ఈ పరిస్థితుల్లో పత్తి కనుమరుగవుతోందా.. అంటే పరిస్థితులు అవుననంటున్నాయి. ఏటేటా దారుణంగా పడిపోతున్న పత్తి సాగుపై శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రోత్సాహకాలను అందించి అయినా పత్తి సాగును బతికించుకోవాలని సూచిస్తున్నారు. అయితే ఇందుకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. గత మూడేళ్లలో లక్షల ఎకరాలకు పైగా పత్తి సాగు తగ్గిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఈ పరిస్థితుల్లో పత్తి సాగుకు ప్రోత్సాహం మాట పక్కన పెడితే విత్తన ధరలు పెంచుకునేందకు కంపెనీలకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. దీంతో ఖరీఫ్‌లో పత్తి సాగుకు రైతులపై విత్తన భారం పడనున్నది.

పత్తి విత్తన ప్యాకెట్ ధరను రూ.864 నుంచి రూ.901కి పెరగనున్నది. పత్తి సాధారణ విస్తీర్ణం 3.94 లక్షలు ఎకరాలు కాగా ఎకరాకు 475 గ్రాముల రెండు ప్యాకెట్ల విత్తనాలు అవసరం. ప్యాకెట్‌కు రూ.37 చొప్పున రెండింటికి 74 ధర పెరిగింది. ఈ ప్రకారం గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల రైతులపై దాదాపు రూ.2.91 కోట్లు భారం పడనున్నది. పత్తి సాగులో కర్నూలు జిల్లా మొదటి స్థానంలో ఉండగా రెండో స్థానం పల్నాడు జిల్లా ఉంది. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో 2022లో 3,42,710 ఎకరాల్లో పత్తి సాగు కాగా గత ఖరీఫ్‌లో 2,22,613 ఎకరాల్లో మాత్రమే సాగైంది. దాదాపు 1.20 లక్షల ఎకరాల్లో పత్తి సాగు తగ్గినట్లు వ్యవసాయ శాఖ లెక్కలు చెబుతున్నాయి. ఎరువులు, విత్తన ధరలు పెరుగుతున్న విధంగా పత్తి మద్దతు ధర పెరగడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగు ఖర్చులతో పాటు కూలి భారీగా పెరిగి రైతులపై ఆర్థిక భారం పడుతోంది. ఇదే సమయంలో గులాబి రంగు పురుగు వల్ల దిగుబడులు తగ్గుతున్నాయి. పత్తికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర కూడా రైతులకు గిట్టుబాటు కావడంలేదు. దిగుబడులు పడిపోవడంతో పాటు మార్కెట్ ధరలు పతనవమవుతుండటంతో పత్తి రైతులు నష్టాలను మూటకట్టుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పత్తి సాగుకు రైతులు దూరమవుతున్నారు. పత్తికి ప్రత్యామ్నాయంగా రైతులు మొక్కజొన్న, పొగాకు పంటలను సాగు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పత్తి సాగుకు ప్రోత్సాహకాలు అందించక మరోసారి విత్తన భారం మోపడం దారుణమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మేలుకోకుంటే సంక్షోభం..

పత్తి సాగుకు ప్రోత్సాహకాలు అందించాలని.. బీటీ 2 పత్తిపై గులాబి రంగు సోకుతున్నదని, కొత్త రకం పత్తి విత్తనాలను ఉత్పత్తి చేయాలని, ఇందుకు ప్రభుత్వాలు ముందుకు రావాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. పత్తి సాగును బతికించుకోకపోతే భవిష్యత్‌లో వస్త్రాలపై ప్రభావం పడుతుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఏటేటా సాగు తగ్గడం వల్ల పత్తి ఆధారిత పరిశ్రమలు కూడా నష్టాల బాట పడుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వాలు పత్తి సాగును ప్రోత్సహించే దిశగా చర్యలు చేపట్టాలని లేకుంటే పత్తి సాగుతో పాటు ఆ రంగం కూడా సంక్షోభంలో పడే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.



- లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలతోపాటు నూతన వస్త్రాలు అందజేస్తున్న మంత్రి నారా లోకేశ్



పట్టువస్త్రాలు, ఇంటి పట్టాతో వృద్ధ దంపతుల ఆనందం

పేదలకు పట్టాభిషేకం

- మన ఇల్లు-మన లోకేశ్‌తో పేదింటికి పండుగ
- రూ.వేయి కోట్ల భూములపై శాశ్వత హక్కులు
- తొలిరోజు 546 మందికి నూతన వస్త్రాలతో పట్టాల పంపిణీ
- హామీలను అమలు చేసి మంగళగిరి రుణం తీర్చుకుంటానన్న మంత్రి లోకేశ్

మంగళగిరి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ఎప్పుడు.. ఎవరు వచ్చి ఇల్లు కూల్చేస్తారోననే ఆందోళన అవసరం లేదు. ఆక్రమించారు.. ఇక ఖాళీ చేయండి అని బెదిరిస్తారన్న భయం వీడారు. ఏళ్లుగా నివాసం ఉంటున్నా భయంభయంగా ఇంతకాలం ఉన్న వారు లోకేశ్ 'పట్టా'భిషేకంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. మన ఇల్లు-మన లోకేశ్ నినాదంతో పేదలకు పట్టాభిషేకం కార్యక్రమాన్ని మంగళగిరి డాన్‌బోస్కో ఉన్నత పాఠశాల వద్ద శుక్రవారం మంత్రి లోకేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలిరోజు 546 మందికి శాశ్వత నివేశనపట్టాలను నూతన వస్త్రాలతో కలిసి అందజేశారు. ఎర్రబాలేనికి చెందిన 248 కుటుంబాలకు, నీరుకొండలో 99 కుటుంబాలకు, మంగళగిరి రత్నాలచెరువులో 199 మందికి నివేశనపట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.వేయి కోట్ల విలువైన ఆస్తులపై పేదలకు శాశ్వత హక్కును కల్పించేలా నివేశన పట్టాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 2019 ఎన్నికల్లో సమయం చాలా తక్కువ కావడంతో ప్రజలతో పూర్తిగా మమేకం కాలేకపోయానన్నారు. అందుకే నేనేంటో మంగళగిరి ప్రజలకు తెలియలేదని అందువల్లే 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయానన్నారు. ఆ ఓటమి బాధ కలిగించినా తనలో కసి పెంచిందని, కష్టపడి ప్రజల మదిని (మిగతా 8వ పేజీలో)


గొట్టిపాటి పూర్ణకుమారి


ముత్తి అనురాధ


రాములు భాయ్


ఝాన్సీరాణి


మొండితోక రాణి


వెంకట్ యాదవ్


మురళీ కృష్ణ యాదవ్


జనార్ధనరావు


వెంకట్రావు


రమేష్

నామినేటెడ్ జాతర

- మూడు జిల్లాలు.. పది మందికి పదవులు
- రెండో విడతలో మార్కెట్ కమిటీలకు చైర్మన్ల ప్రకటన

ఆంధ్రజ్యోతి, న్యూస్‌నెట్‌వర్క్, ఏప్రిల్ 4: నామినేటెడ్ పదవుల రెండో జాబితాను ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసింది. మార్కెట్‌యార్డు పదవులను త్వరలో భర్తీ చేస్తామని ఉగాది పర్వదినానికి ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. అన్నట్లుగానే శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా 38 మార్కెట్ యార్డులకు చైర్మన్లను ప్రకటించారు. ఇందులో గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలకు సంబంధించి పది యార్డులు ఉన్నాయి. మూడు జిల్లాలకు కలిపి పది మందిని పదవులు వరించాయి. బాపట్ల జిల్లాలో తొలి విడతలో మార్చి 28న రెండు కమిటీలకు పదవులను ప్రక టించగా శుక్రవారం ఆరు కమిటీల పదవులను భర్తీ చేసింది. దీంతో ఈ జిల్లాలో మొత్తం కమిటీలకు చైర్మన్ల నియామకం ముగిసింది. ఇక పల్నాడు జిల్లాలో తాజాగా వినుకొండ, ఈపూరు, రొంపిచర్ల మార్కెట్ యార్డులకు, గుంటూరు జిల్లా పరిధిలో దుగ్గిరాల యార్డు పదవులను భర్తీ చేశారు. ప్రభుత్వం కొలువుదీరిన దగ్గర నుంచి నామి నేటెడ్ ప్రాతిపదికన భర్తీ చేసే ఏఎంసీ చైర్మన్ల నియామకం కోసం కూటమి పార్టీల ద్వితీయశ్రేణి నేతాగణం ఎదురుచూస్తూ వస్తోంది. ఆశావహులు ఎక్కువగా ఉండడంతో కసరత్తు కోసం ఎక్కువ సమయం తీసుకోవాల్సి రావడంతో జాప్యం జరుగుతూ వచ్చింది. ఈ పరిస్థితుల్లో రిజర్వేషన్లు, సామాజిక వర్గాలు, పార్టీ విధేయత ప్రాతిపదికగా ఇప్పటికి రెండు విడతలుగా మార్కెట్ యార్డుల చైర్మన్లను ప్రభుత్వం ప్రకటించింది. యార్డు చైర్మన్ పదవులను దక్కించుకున్న నేతలకు నాయకులు, కార్యకర్తలు (మిగతా 8వ పేజీలో)

కాటేసిన కరెంట్

- విద్యుత్ మరమ్మతుల్లో అపశృతి
- విద్యుత్‌శాఖ ఉద్యోగులు ఇద్దరు మృతి
- ఆ కుటుంబాలకు అండగా ఉంటామన్న మంత్రి

కొల్లూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ పునరుద్ధరణకు మరమ్మతులు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై ఇద్దరు ఉద్యోగులు మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని ఈపూరు గ్రామంలో చోటు చేసుకుంది. విద్యుత్ ఏఈ కె.సుధాకరబాబు తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లవారుజామున గాలులతో కూడిన వర్షానికి ఈపూరులోని ఓ డొంకలో తాటిచెట్టు విద్యుత్ తీగలపై పడింది. దీంతో ఈపూరులంక సబ్‌స్టేషన్‌కు విద్యుత్ సరఫరా నిలిచిపోయి లంక గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న ఏఈ సిబ్బందితో తెల్లవారుజామున ఈపూరు చేరుకుని తీగలపై పడిన తాటిచెట్టును యంత్ర సహాయంతో తొలగింపజేశారు. అనంతరం ఆరుగురు సి బ్బందితో తీగలను స్తంభాలకు అమర్చుతున్నారు. ఆ సమ యంలో ఓ తీగలో విద్యుత్ ప్రసరించింది. విద్యుత్ ప్రసరణను గుర్తించిన నలుగురు అప్రమత్తమై దూకేశారు. అయితే దోనేపూడి లైన్‌మన్ పోతార్లంక లీలాదుర్గాశంకర్(40), చిలుమూరు జూనియర్ లైన్‌మన్ ఆకుల మహేష్(37) విద్యుదాఘాతానికి గురై స్తంభాలపై నుంచి కిందపడిపోయారు. ఏఈ, సిబ్బంది వారిని తొలుత కొల్లూరుకు ఆ తర్వాత తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్ప టికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ప్రమాద ఘటనపై ఏఈ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పంచనామా, పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అందజేశారు.



తీగలపై పడిన తాటిచెట్టు

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం..

లైన్‌మన్ శంకర్‌కు భార్య, ఓ కుమార్తె ఉన్నారు. సచివాలయ ఉద్యోగిగా విద్యుత్ శాఖలో చేరిన మహేష్ సేవలు అందిస్తున్నారు. అతడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నా రు. విధి నిర్వహణలో సిబ్బంది మృతి చెందడంపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దిగ్భ్రాంతి చెందారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని,వారిని అన్ని విధాలా ఆదుకుంటామని ప్రకటించారు. ఘటనపై విచారణకు మంత్రి ఆదేశించారు. ఎల్‌సీ తీసుకునే విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని మంత్రి స్పష్టం చేశారు. టీడీపీ నేత షైనేని మురళీకృష్ణ ప్రమాద సమాచారాన్ని ఎమ్మెల్యే ఆనందబాబుకు ఇచ్చారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే ఉద్యోగులు కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందాల్సి న సహాయాన్ని సత్వరం అందిస్తామన్నారు.


లీలాదుర్గా శంకర్


మహేష్

జీడీసీసీ ఇన్‌చార్జి సీఈఓ ఎవరో..?

- ఈ నెల 14 న అమెరికా వెళ్లనున్న సీఈఓ కృష్ణవేణి
- సభా సంఘం, 51 విచారణ ముందుకు సాగేదెలా..

8

తెనాలి పుర పీఠంపై కూటమి కన్ను

- చైర్‌పర్సన్ పదవి కోసం టీడీపీ పావులు
- వైసీపీని వీడిన కొందరు కౌన్సిలర్లు
- అవిశ్వాసంతో గెలుపునకు అడుగులు
- కలసిరానున్న ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

అప్పులబాధ తాళలేక రైతు ఆత్మహత్య

వెల్దుర్తి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): అప్పులబాధ తాళలేక నీటి కుంటలో దూకి రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని శిరిగిరిపాడులో శుక్రవారం జరిగింది. శిరిగిరిపాడు గ్రామానికి చెందిన బండి కోటేశ్వరరావు (43) తనకున్న ఐదెకరాలతోపాటు మరో ఐదు ఎకరాలను కౌలుకు తీసుకొని పత్తి, మిర్చి సాగు చేశాడు. గత మూడేళ్లుగా పంటలు సరిగా పండక, గిట్టుబాటు ధర లేకపోవడంతో సుమారు రూ. 35 లక్షల దాకా అప్పులు పేరుకుపోయాయి. దీంతో మనస్తాపం చెందిన కోటేశ్వరరావు గ్రామ సమీపంలోని నీటి కుంటలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య నిర్మలతోపాటు ఇరువురు కుమారులు ఉన్నారు.

డైట్‌లో డిప్యుటేషన్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

ప్రత్తిపాడు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు మండల పరిధిలోని తుమ్మలపాలెం వద్ద నున్న డైట్ కళాశాలలో సీనియర్ లెక్చరర్లు, లెక్చరర్ పోస్టులకు డిప్యుటేషన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి రేణుక తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ, మున్సిపల్ యాజమాన్యాల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో పాటు అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఎంఈవోలు స్కూల్ అసిస్టెంట్లు ప్రభుత్వ జిల్లా శిక్షణా సంస్థలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ నెల పదవ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ నెల 16, 17 తేదీలలో పరీక్ష, 19వ తేదీన ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. మరింత సమాచారం కోసం 9440846046 నెంబరులో సంప్రదించాలన్నారు.

రూ. 7వేల 200 కోట్లు విడుదలతో ఉద్యోగుల్లో ఆనందం

గుంటూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ. 25 వేల కోట్లలో కూటమి ప్రభుత్వం ఎన్‌జీవో నేతల విజ్ఞప్తి మేరకు తొలి విడతగా రూ. 7 వేల 200 కోట్లు విడుదల చేయడ పట్ల ఉద్యోగుల్లో ఆనందం నెలకొందని ఎన్‌జీవో అసోసియేషన్ నేతలు హర్షం వ్యక్తం చేసారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ కార్యవర్గ సమావేశం స్థానిక ఎన్జీవో రిక్రియేషన్ హాలులో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా జేఏసీ ఛైర్మన్, సంఘం జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి జగదీష్, రాష్ట్ర కార్యదర్శి రాంప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గత ప్రభుత్వం ఉద్యోగులకు రావలసిన సుమారు ఇరువై అయిదు వేల కోట్ల బకాయిలను విడుదల చేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌లను రాష్ట్ర ఎన్‌జిఓ సంఘ నాయకులు శివారెడ్డి, విద్యాసాగర్‌లు విజ్ఞప్తి చేసారన్నారు. వారి విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం దాదాపుగా ఏడువేల రెండు వందల కోట్ల రూపాయల బకాయిలు చెల్లింపు చేసినందు వలన ఉద్యోగులలో ఆనందం నెలకొందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శిగా శ్యామ్ సుందర్ శ్రీనివాస్, అర్గనైజింగ్ కార్యదర్శిగా సుకుమార్, మహిళా ఉపాధ్యక్షురాలుగా శ్రీవాణి మహిళా సంయుక్త కార్యదర్శిగా విజయలక్ష్మి, జిల్లా సంయుక్త కార్యదర్శిగా సయ్యద్ జానీబాష, క్రిష్ణ కిషోర్, విజయ్ బాబులను కో ఆప్షన్ ద్వారా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

→ ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు తుళ్ళూరు, లింగాయపాలెంలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్‌లు కావలెను. సంప్ర॥ సెల్ : 90147 99522, 96424 84424
AJG-210600

→ గుంటూరు సిటీలోని ప్రముఖ సంస్థలో పనిచేయుటకు డ్రైవర్లు, వాచ్‌మెన్‌లు, బాడీగార్డ్‌లు, టెలికాలర్స్, ఆఫీస్ స్టాఫ్ కావలెను. సంప్ర॥ 63051 22366.
AJG-210534

→ Need Markeging Executives, Salary + Incentives available @ NR POLYMERS, Etukuru Road, Guntur. Contact : 7330757888, 7330737888.
VLA-1286

→ గోడౌన్ నందు ఉండుటకు వాచ్‌మెన్ కుటుంబం కావలెను. జీతం : 9000, అడ్రస్ : వెంకట సీతా వరలక్ష్మీ ట్రేడర్స్, Opp. స్టాల్ గరల్స్ హైస్కూలు, నగరంపాలెం, గుంటూరు.
AJG-210535

→ ప్రముఖ కూల్ డ్రింక్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు యువతి, యువకులు కావలెను. జీతం : 15,000 + 3వేలు, అర్హత : డిగ్రీ, సంప్ర॥ 9121469383.
AJG-210610

→ శివకార్తికేయ హోంకేర్ నందు వృద్ధులను / పేషంట్స్‌ని / పిల్లలను చూసుకొనుటకు ఇంటి పని / వంట పనిచేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph.: 99120 11499, 99120 11899.
AJH-003137

PLOT FOR SALE

→ గుంటూరు NH5 హాయ్‌ల్యాండ్ దగ్గరలో చిన కాకాని గ్రామం నందు డో.నెం. 6-188 కు సమీపమున సుమారు 160 చ.గల విస్తీర్ణం గల ప్లాట్ అమ్మకానికి కలదు. ✆ 98499 77702
AJB-1973

రియల్ ఎస్టేట్

→ శ్రీకృష్ణ బృందావనం ! ఫార్మ్ హౌస్ లాండ్ గుంటూరు నుండి బోయపాలెం మీదుగా కొండవీడు 25 కి.మీ. పర్యటక ప్రాంతం సమీపంలో ® సెంటు - లక్ష రూపాయలు, 14 సెంట్లు, 10 సెంట్లు బిట్స్ కలవు, తోట పేసే ఉన్నది, పక్కా రిజిస్ట్రేషన్, సంప్ర॥ 9381449563.
AJG-210545

→ అమరావతి IJM రైస్ ట్రీ పార్క్, నంబూరు, కొప్పురావూరు, కంతేరు పరిసర ప్రాంతాలలో VUDA అప్రూవ్డ్ ప్లాట్స్ కావలసిన వారు సంప్రదించండి: M.V. చౌదరి - 9885 163 444.
AJG-210533

→ బాపట్ల జిల్లా, అమృతలూరు గ్రామంలో మంచి లొకాలిటీలో 215 గజాల ఇంటి స్థలం & రోడ్డుకు సమీపంలో 5 ఎకరాల పొలం అమ్మకానికి గలదు. సంప్ర:7893841849.
AJH-15007

EDUCATION

→ BPT, BSc., (MLT) సీట్లు : విజయవాడలోని ప్రముఖ కాలేజీలో 2024-25 సం.కి BPT, BSc., (MLT) మేనేజ్‌మెంట్ సీట్లు కలవు. సంప్రదించండి : Principal 80082 80062.
AJT-1112

SPOKEN ENGLISH

→ ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు : సులభంగా మాట్లాడండి. 5 రోజులు ఆఫ్ / ఆన్‌లైన్ క్లాసులు వాట్సాప్ ద్వారా రేపటి నుండి హాజరుకండి. ప్రామాణిక, 10/4, అరండల్‌పేట, మాలకొండయ్య కాలనీ, గుంటూరు. సెల్: 94405 39029.
AJG-210547

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)



సదా మీ సేవలో

అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	- 97036 18725
గుంటూరు 2 టౌన్	- 99854 01056
తెనాలి	- 99854 11202
నరసరావుపేట	- 99854 11206
బాపట్ల	- 99663 35084
పిడుగురాళ్ళ	- 93909 05725
మంగళగిరి	- 93986 73618
అమరావతి	- 95027 86195
పొన్నూరు	- 97042 99094
రేపల్లె	- 99854 12254
చిలకలూరిపేట	- 98852 71281
వినుకొండ	- 99662 50266
మాచర్ల	- 88861 19952
సత్తెనపల్లి	- 91103 23914
ప్రత్తిపాడు	- 63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

రాజధానికే ప్రత్యేక ఆకర్షణగా..

అమరావతిలో సెంట్రల్‌పార్కు

- 195 ఎకరాల విస్తీర్ణంలో జోరుగా సాగుతున్న పనులు
- 50.9 ఎకరాల విస్తీర్ణంలో భారీ జలాశయం

(ఆంధ్రజ్యోతి, మంగళగిరి)



సెంట్రల్ పార్కు జలాశయాన్ని నీరుకొండ జలాశయంతో కలిపేందుకు తీస్తున్న కొండవీటి వాగు కెనాల్

అమరావతిలో సెంట్రల్‌పార్కు పనులు చాల జోరుగా సాగుతున్నాయి. ఈ సెంట్రల్ పార్కును విట్ యూనివర్సిటీ వెనుకభాగంలో సుమారు 195 ఎకరాల విస్తీర్ణంలో రాజధానికే ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా చాల సుందరంగా మరింత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. దీనికోసం రమారమి రూ 1500 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నారు. సెంట్రల్ పార్కు మధ్య 50.9 ఎకరాల విస్తీర్ణంలో భారీ జలాశయాన్ని ఏర్పాటుచేసి దాని చుట్టూ వివిధ రకాల పార్కులను, అయిదు నక్షత్రాల రిసార్టులను ఏర్పాటుచేస్తారు. ప్రత్యేకించి పార్కు మధ్య వుండే జలాశయాన్ని 50.9 ఎకరాల విస్తీర్ణంలో 0.03 టీఎంసీల నీటిని నిల్వ వుంచేవిధంగా తయారుచేస్తున్నారు. ఈ సెంట్రల్‌పార్కు మధ్య ఏర్పాటవుతున్న ఈ జలాశయానికి నీటిని సరఫరా చేసేందుకు అనంతవరం కొండల నుంచి వస్తున్న వాగుతో దీనిని అనుసంధానం చేస్తున్నారు. ఈ వాగును పది మీటర్ల లోతు 20 నుంచి 30 మీటర్ల వంతున వెడల్పు వుండేలా అభివృద్ధి చేస్తున్నారు. ఇదే సందర్భంలో సెంట్రల్‌పార్కు మధ్య వుండే బ్యాలెన్స్‌డ్ రిజర్వాయర్‌లో నీటి సామర్థ్యం 0.03 టీఎంసీలను మించినట్టయితే దానిని మళ్లీ ప్రత్యేక కాలువ ద్వారా నీరుకొండ వద్ద ఏర్పాటయ్యే జలాశయానికి తరలిస్తారు. ఇందుకోసం నీరుకొండ వద్ద 440 ఎకరాల విస్తీర్ణంలో 0.4 టీఎంసీల సామర్థ్యం కలిగివుండే జలాశయాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు నీరుకొండ వద్ద జలాశయం తాలూకు తవ్వకం పనులను ఆరంభించారు. నీరుకొండ జలాశయం-శాఖమూరు సెంట్రల్‌పార్కు మధ్య సుమారు రెండున్నర కిలోమీటర్ల పాటు వున్న గ్యాప్‌లో కొత్తగా కాలువ తీస్తున్నారు. ఈ కాలువ ద్వారా నీరుకొండ జలాశయాన్ని సెంట్రల్‌పార్కు మధ్య వున్న బ్యాలెన్స్‌డ్ రిజర్వాయర్‌తో అనుసంధానం చేస్తున్నారు. ప్రస్తుతం నీరుకొండ జలాశయం, సెంట్రల్‌పార్కు జలాశయం, ఈ రెండింటిని కలుపుతూ కొత్త కాలువ, అలాగే సెంట్రల్‌పార్కుకు ఆవల శాఖమూరు వైపు నుంచి అంటే అనంతవరం వైపునుంచి వచ్చే కాలువ విస్తరణ పనులను ముమ్మరంగా జరిపిస్తున్నారు. ఇందుకోసం నిత్యం 16 జేసీబీలతోపాటు 60కి పైగా ట్రక్కులను నిర్విరామంగా వినియోగిస్తూ పనులను రేయింబవళ్లు జరిపిస్తున్నారు. ఇంకో వైపు కృష్ణాయపాలెం వద్ద కూడ 0.1 టీఎంసీల నీటిని నిల్వ చేసేందుకుగాను 190 ఎకరాల విస్తీర్ణంలో జలాశయం తవ్వకం పనులను ఆరంభించారు. ఈ పనులన్నింటినీ రాజధాని అమరావతి వరద నివారణ చర్యల్లో భాగంగా చకచకా జరిపించేస్తున్నారు. సెంట్రల్ పార్కులో వివిధ రకాల ఉద్యానవనాల ఏర్పాటును మినహాయించి కేవలం జలాశయం, కాలువల నిర్మాణం, నీరుకొండ, కృష్ణాయపాలెం జలాశయాల ఏర్పాటు, కొండవీటివాగు, పాలవాగుల విస్తరణకోసం సుమారు రూ 1236 కోట్లను ఖర్చు చేస్తున్నారు. సెంట్రల్ పార్కులో జలాశయం మినహా మిగతా పనుల నిమిత్తం మరో వేయి కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నారు. వీటిలో ఇప్పటికే వైల్డర్‌నెస్ పార్కుకు ఓ స్థాయి రూపురేఖలను తీసుకువచ్చారు. ఫ్లవర్ గార్డెన్ పనులు చురుకుగా సాగుతున్నాయి. సెంట్రల్ పార్కు పనులను అతివేగంగా జరిపించడంకోసం ఏడీసీఎల్ ఆయా పనులను విభజించి వేర్వేరు టెండర్ల రూపంలో కాంట్రాక్టులు ఇచ్చింది. దీని ఫలితంగా క్షేత్రస్థాయిలో పనులు చాల జోరుగా సాగిపోతున్నాయి.



సెంట్రల్ పార్కులోని జలాశయం

ప్రభుత్వ ఆమోదం కోసం జడ్పీ బడ్జెట్

గుంటూరు సిటీ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. 2025-2026 అంచనా బడ్జెట్‌కు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపారు. పాలకవర్గం బడ్జెట్‌ను ఆమోదించని పరిస్థితుల్లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వానికి పంపే వెసులుబాటును ఈ ఏడాది వినియోగించారు. మార్చి 15వ తేదీన బడ్జెట్ ఆమోదం కోసం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. అయితే వైసీపీ జడ్పీటీసీలు ఆ సమావేశాన్ని బాయ్‌కాట్ చేశారు. ఆ తర్వాత వారంలో మరలా సమావేశం ఏర్పాటు చేసేందుకు జడ్పీ ఛైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా ప్రయత్నం చేశారు. అనివార్య కారణాల వల్ల ఆ సమావేశాన్ని కూడా వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో ఆర్థిక సంవత్సరం ఆరంభమయినందున వార్షిక బడ్జెట్‌ను ఆమోదింప చేసేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకున్నారు. పాలకవర్గం బడ్జెట్‌ను ఆమోదించక పోతే దాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించే అవకాశం ఉంటుంది. రూ. 643.80 కోట్ల బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం కోసం పంపారు. ఈ మేరకు సీఈఓ వి జ్యోతి బసు జిల్లా కలెక్టర్ ద్వారా బడ్జెట్ ప్రతిని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శికి పంపినట్లు తెలుస్తుంది. అక్కడ బడ్జెట్ ఆమోదం పొందటం లాంఛనమే అని అంటున్నారు. ఈ నిర్ణయంతో నూతన ఆర్థిక సంవత్సరంలో జడ్పీ ఖర్చులకు ఉన్న ఇబ్బందులు అన్నీ తొలగిపోయినట్లే అని అంటున్నారు.



జూనియర్ విభాగంలో ప్రథమ స్థానం పొందిన ఎడ్ల జతతో యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీ ఆలపాటి

వేటపాలెం ఎడ్ల జతకు ప్రథమ స్థానం

తెనాలి అర్బన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : ఆలపాటి వెంకట్రామయ్య స్మారక ఎడ్ల బల ప్రదర్శనలో జూనియర్ విభాగంలో వేటపాలెం ఎడ్లజత ప్రథమ స్థానంలో నిలిచాయి. తెనాలి మార్కెట్ యార్డులో జరుగుతున్న పోటీలలో అత్తోట శిరీష చౌదరి, శివకృష్ణ చౌదరి ఎడ్ల జత 3582 అడుగుల దూరం బండ లాగాయి. హైదరాబాద్ రోహన్‌బాబు ఎడ్ల జత 3307 అడుగుల దూరం లాగి రెండవ స్థానం, గుంటూరు సోమిశెట్టి ఆంజనేయులు ఎడ్ల జత 3033 అడుగుల దూరం లాగి మూడవ స్థానం, వెంగయపాలెం వెల్లం సాంబశివరావు ఎడ్ల జత 2902 దూరం లాగి నాల్గవ స్థానం, చల్లపల్లి కాకర్ల సురేష్‌బాబు ఎడ్ల జత 2700 దూరం లాగి ఐదవ స్థానంలో నిలిచాయి. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

వాస్కోడిగామ ఎక్స్‌ప్రెస్ హుబ్లీ వరకే

గుంటూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): వారంలో నాలుగు రోజుల పాటు గుంటూరు మీదగా రాకపోకలు సాగించే నంబరు. 18047 షాలిమార్ - వాస్కోడిగామ అమరావతి ఎక్స్‌ప్రెస్‌ని ఈ నెల 17, 19, 21, 22, 24, 26, 28 తేదీల్లో సాంకేతిక కారణాల వలన హుబ్లీ వరకే నడపడం జరుగుతుందని గుంటూరు డీఆర్ఎం రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని వలన నంబరు. 18048 వాస్కోడిగామ - షాలిమార్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 20, 22, 24, 25, 27, 29, మే 1 తేదీల్లో హుబ్లీ నుంచి షాలిమార్‌కు నడపడం జరుగుతుం దన్నారు.

స్కేటర్ జెస్సీరాజ్‌కు సీఎం అభినందన



మంగళగిరి సిటీ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ స్కేటర్, ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు గ్రహీత మాత్రపు జెస్సీరాజ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. తైవాన్‌లో ఇటీవల జరిగిన అంతర్జాతీయ ఆర్టిస్టిక్ స్కేటింగ్ చాంపియన్‌షిప్‌లో జెస్సీరాజ్ రెండు స్వర్ణాలు, రజతం, కాంస్య పతకాలను సొంతం చేసుకుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఏపీ సచివాలయంలో శుక్రవారం తల్లిదండ్రులు రాధా, సురేష్, సోదరుడు జోయల్‌తో కలిసి సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. జెస్సీరాజ్ చిరుప్రాయంలోనే అంతర్జాతీయ క్రీడా వేదికపై రాణించడం గొప్ప విషయమని సీఎం చంద్రబాబు ప్రశంసదించారు. రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకోసం అమరావతిలో స్పోర్ట్స్ సిటీని నిర్మిస్తున్నామని తెలిపారు. జెస్సీరాజ్ భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలని సూచించారు.

ఆటో బోల్తా : వృద్ధురాలి మృతి



జోజమ్మ

వినుకొండటౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): బతుకుతెరువు కోసం కూలీ పనులకు ఆటోలో ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు ఆటో బోల్తాపడటంతో వృద్ధురాలు మృతిచెందగా మరో 9 మందికి గాయాలైన సంఘటన పిట్టంబండ గ్రామ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. మండలంలోని నాగులవరం గ్రామం నుంచి ఏనుగుపాలెం గ్రామానికి మిరపకోతలకని ప్రయాణిస్తుండగా ఆటో అదుపు తప్పడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో ఉమ్మడివరం ఎస్సీ కాలనీకి చెందిన జోజమ్మ (55) తీవ్రగాయాలు కావడంతో వినుకొండ వైద్యశాలలో ప్రథమ చికిత్స అనంతరం గుంటూరు తరలిస్తుండగా మృతి చెందింది. ఆమెతో పాటు మేడిపల్లి ఆదెమ్మ, విప్పర్ల మరియమ్మ, కృష్ణవేణిలకు తీవ్రగాయాలు కాగా మరికొంతమందికి స్వల్పగాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న 108 సిబ్బంది క్షతగాత్రులను వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జనగణనతో పాటు సమగ్ర కులగణన చేపట్టాలి

ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు

గుంటూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో జనగణనతో పాటు సమగ్ర కులగణన చేపట్టాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర రావు తెలిపారు. సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం గుంటూరులోని టీటీడీ కల్యాణ మండపంలో శుక్రవారం జరిగింది. 26 జిల్లాల నుంచి ముఖ్య నేతలు హాజరై పలు తీర్మానాలను ప్రవేశపెట్టారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కేసన మాట్లాడుతూ విజయవాడలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన తరహాలోనే రాజధాని అమరావతిలో పూలే విగ్రహాన్ని నిర్మించాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగా నామినేటెడ్ పదవులు, పనుల్లో 34 శాతం ఓబీసీలకు కేటాయించాలని కోరారు. చట్టసభల్లో 33 శాతం ఓబీసీలకు రిజర్వేషన్లు కేటాయిస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్‌లో ఓబీసీలకు సబ్ కోటా ప్రకటించాలని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. సమావేశంలో సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతికుమార్, అన్నవరపు నాగమల్లేశ్వరరావు, కన్నా మాష్టారు, పారేపల్లి మహేష్, కోలా అశోక్, కొల్లూరి హనుమంతరావు, ఎంవీవీఎస్ఎన్ మూర్తి, ఉప్పాల శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేసన శంకరరావు

కేసనకు ఎమ్మెల్సీకి సిఫార్సు చేయాలి

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవికి కేసన శంకరరావును కూటమి ప్రభుత్వం సిఫార్సు చేయాలని సంఘ నేతలు తీర్మానం చేశారు. గత ఎన్నికల ముందు గుంటూరులో జరిగిన సంఘ కార్యవర్గ సమావేశంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ఏపీ బీసీ సంక్షేమ సంఘం మద్దతు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.30 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	128, 138, 148
చికెన్ విత్ స్కిన్(కిలో)	240.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	250.00

వేటాడి.. వెంటాడి ప్రతీకార హత్య

మూడు రోజుల తరువాత మృతదేహం లభ్యం

మాచర్ల రూరల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): తన కుమారుడిని అకారణంగా నరికి కోమాలో ఉండేట్టు చేసిన వ్యక్తిపై ఓ మహిళ ప్రతీకారం తీర్చుకునేందుకు ప్రత్యర్థిని వేటాడి.. వెంటాడి కిడ్నాప్ చేసి హతమార్చి పశువేముల గ్రామ సమీపంలోని పొలాల్లో పడేసిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. విజయపురిసౌత్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... మాచర్ల మండలం పశువేముల గ్రామానికి చెందిన బెజవాడ బ్రహ్మం, అతని మామ పండ్ల హరిశ్చంద్ర (64) మధ్య 2024 డిసెంబరు 16వ తేదీన గ్రామంలో ఘర్షణ జరుగుతుండగా సర్దిచెప్పేందుకు బెజవాడ రమేష్, అతని సోదరి మంగమ్మలు ప్రయత్నించారు. ఆ సమయంలో పండ్ల హరిశ్చంద్ర అతని బంధువులు కోపోద్రేకులై బెజవాడ రమేష్, మంగమ్మలపై గొడ్డలితో దాడి చేశారు. రమేష్ తలకు తీవ్ర గాయం కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. అప్పటి నుంచి గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. తన కుమారుడు రమేష్‌ను అకారణంగా నరికి ఆసుపత్రి పాలు చేసినందుకు తల్లి కోటమ్మ ప్రతీకారం పెంచుకుంది. కాగా గొడవ అనంతరం హరిశ్చంద్ర గ్రామం వదిలి తెలంగాణ రాష్ట్రంలోని నాగార్జున సాగర్ నియోజకవర్గం హిల్‌కాలనీలో తలదాచుకుంటున్నాడు. పండ్ల హరిశ్చంద్రను హతమార్చేందుకు కోటమ్మ పథకం పన్నింది. ఇందులో భాగంగా ఈ నెల 2వ తేదీన హిల్ కాలనీ వెళ్లి హరిశ్చంద్ర కోసం కోటమ్మ ఆమె బంధువులైన వెంకన్న, కోటేశ్వరరావు, భాస్కర్, భార్గవ్‌లు కాపుకాచారు. పెన్షన్ తీసుకునేందుకు హరిశ్చంద్ర బయటకు రాగానే అప్పటికే కాపుకాచిన ప్రత్యర్థులు కిడ్నాప్ చేసి కారులో ఎక్కించుకొనిపోయారు. మండలంలోని పశువేముల శివారులోని సీతారామపురానికి అరకిలోమీటరు దూరంలో ఓ వ్యవసాయ భూమిలో హరిశ్చంద్రను హత్య చేసి మృతదేహంపై తాటాకులు కప్పి వెళ్లిపోయారు. గురువారం కురిసిన గాలివానకు తాటాకులు ఎగిరిపోవడంతో శుక్రవారం మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. పల్నాడు జిల్లా ఎస్పీ కంచె శ్రీనివాసరావు సంఘటనా ప్రదేశానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి తెలంగాణ పోలీసులకు సమాచారం అందించారు. హిల్‌కాలనీ పోలీసులు అక్కడకు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిల్‌కాలనీ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కాగా ఈ నెల 2వ తేదీన హరిశ్చంద్ర మిస్సింగ్‌పై హిల్‌కాలనీ పోలీస్‌స్టేషన్లో కేసు నమోదైంది. కోటమ్మను హిల్‌కాలనీ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మిగతా నలుగురు పరారీలో ఉన్నారు.

శ్రీరామనవమి శుభాకాంక్షలతో..



గుంటూరు : నాజ్ థియేటర్

గుంటూరు	:హరిహరమహల్	ఒంగోలు	:రవి ప్రియమాల్
గుంటూరు	:వి ప్లాటినో	రేపల్లె	:బసవేశ్వర
గుంటూరు	:ఫోనిక్స్‌మాల్ (మైత్రి)	సత్తెనపల్లి	:శ్రీనివాస
గుంటూరు	:జె.ఎల్.ఈ.సినిమాస్	మాచర్ల	:కళామందిర్
తెనాలి	:సంగమేశ్వరకాంప్లెక్స్	అద్దంకి	:మిని వి.ఎస్.ఎస్

CH.S.V.K.P.R. DHARMENDRA release

గుంటూరు రైల్వే డివిజన్‌ని చిరకాలం గుర్తుంచుకొంటాను

గుంటూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): గుంటూరు రైల్వే డివిజన్‌లో డీఆర్ఎంగా అనేక కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేయడం జరిగింది. అవి ఎంతో సంతృప్తినిచ్చాయి. గుంటూరు డివిజన్‌ని చిరకాలం గుర్తుంచుకొంటానని బదిలీపై వెళుతున్న డీఆర్ఎం ఎం రామకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక అరండల్‌పేట ఒకటో లైనులోని రైల్‌మహల్‌లో బదిలీపై నైరుతీ రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ సేఫ్టీ ఆఫీసర్‌గా వెళుతున్న డీఆర్ఎం రామకృష్ణకు వీడ్కోలు సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన్ని రైల్వే అధికారులు, యూనియన్ల నాయకులు ఘనంగా సత్కరించారు. డీఆర్ఎం మాట్లాడుతూ తన హ యాంలో రికార్డు స్థాయిలో 3,451 మిలియన్ టన్నుల సరుకు రవాణని అధిగమించడం జరిగిందన్నారు. డివిజన్ ఏర్పడిన తర్వాత ఇంత పెద్ద మోతాదులో లోడింగ్ జరగడం ఇదే ప్రప్రథమమని చెప్పారు. ఇందుకోసం అధికారులు, సిబ్బంది కష్టపడి బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. తన పదవీకాలంలో రిఫరల్ ఆస్పత్రుల సంఖ్యని 16కి పెంచడం జరిగింది. దీని వలన సిబ్బందికి స్థానికంగానే వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. డివిజన్ మొత్తాన్ని తాను ఒకే కుటుంబంగా భావించానని చెప్పారు. లెవల్ క్రాసింగ్ గేట్ల తొలగింపు, ఇంటర్‌లాకింగ్ పనులు, ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ సిస్టం పనులను పెద్దఎత్తున చేపట్టామన్నారు. రన్నింగ్ స్టాఫ్ పనిగంటలను కూడా తగ్గించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డీఆర్ఎం అందించిన సేవలను ఏడీఆర్ఎం కే సైమన్, ఇతర అధికారులు ప్రశంసించారు. చిన్న ఉద్యోగి సమస్యతో వచ్చినా డీఆర్ఎం ఆలకించి పరిష్కరించేవారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డీపీవో షాబాజ్ హనూర్, సీనియర్ డీఎస్‌టీఈ రత్నాకర్ తదితరులు పాల్గొని డీఆర్ఎంని సత్కరించారు.

వీడ్కోలు సభలో డీఆర్ఎం రామకృష్ణ



ప్రసంగిస్తున్న డీఆర్ఎం రామకృష్ణ

బహిరంగ ప్రకటన

ICICI Bank ICICI బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : ల్యాండ్ మార్క్, రేస్ కోర్సు సర్కిల్, వడోదర - 390 007.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా - కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో ఏప్రిల్ 16 2025న, తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. ఇ-వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.inలో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: కర్నూలు	
027962019487	ఎ చంద్ర శేఖర్
శాఖ పేరు: హిందూపురం	
067262006589	అక్తర్ ఆస్మా
శాఖ పేరు: నంద్యాల	
068862004972	పల్లపు మనోహర్
శాఖ పేరు: కనిగిరి	
069862017816	మెతుకూరి కృష్ణ
శాఖ పేరు: విశాఖపట్నం- హెచ్‌పీసీఎల్	
126962002875	దినేష్ కుమార్ గుర్జార్
శాఖ పేరు: పోరంకి	
236862001951	తిరుపతి కిషోర్
శాఖ పేరు: విశాఖపట్నం-అక్కయ్యపాలెం	
241162001214	రాజేశ్వరరావు బల్లా
శాఖ పేరు: నెల్లూరు-వేదాయపాలెం	
250362002613	చలమల వినోద్ కుమార్ రెడ్డి
250362002707	చలమల వినోద్ కుమార్ రెడ్డి
250362002709	చలమల వినోద్ కుమార్ రెడ్డి
250362002810	చలమల వినోద్ కుమార్ రెడ్డి
శాఖ పేరు: తెనాలి	
253162006827	నంబూరు వివిఎంబి నాగ ఫణీంద్ర

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: సత్తెనపల్లి	
285362000584	[illegible]
శాఖ పేరు: [illegible]	
307262002722	[illegible]
శాఖ పేరు: జంగమేశ్వరపురం	
307362001310	మండలపు నరసింహారావు
307362001376	మండలపు నరసింహారావు
307362001967	మండలపు నరసింహారావు
శాఖ పేరు: పలమనేరు-ఆంధ్రప్రదేశ్	
363162002408	కె సురేష్
363162002423	కె సురేష్
శాఖ పేరు: పీలేరు	
375562002355	ఎం శైలజాక్షి
శాఖ పేరు: పుయ్యూరు-ఆంధ్రప్రదేశ్	
375962002424	ఇందుపల్లి లిఖిత చంద్రిక
శాఖ పేరు: గుంటూరు	
630762031656	బ్రహ్మయ్య కర్నాటి
శాఖ పేరు: నెల్లూరు	
631062022423	షేక్ యాస్మిన్ బాబు
631062022535	షేక్ యాస్మిన్ బాబు
631062022604	షేక్ యాస్మిన్ బాబు
శాఖ పేరు: ఏలూరు	
631362011494	పూసల సాయిప్రసన్న
శాఖ పేరు: కర్నూలు- సి క్యాంపు	

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
756762001649	షేక్ అబ్దుర్ రెహమాన్
756762002166	షేక్ అబ్దుర్ రెహమాన్
శాఖ పేరు: విశాఖపట్నం- సీతా నగర్	
789462000204	రేఖ తులసీరావు
శాఖ పేరు: బెంగళూరు-సజ్జాపూర్ వెస్ట్	
194962000685	నాగిరెడ్డి రాజశేఖర రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్- శివం రోడ్	
236262001720	గురిగిపాటి ఫణి ప్రసన్న
శాఖ పేరు: హైదరాబాద్ బంజారాహిల్స్ 14	
236562002510	బోడిరెడ్డి నాగిరెడ్డి
శాఖ పేరు: కోదాడ, తెలంగాణ	
363362004881	మునగపాటి నరసింహారావు
శాఖ పేరు: హైదరాబాద్-విద్య నగర్	
568462000074	గురిగిపాటి ఫణి ప్రసన్న
శాఖ పేరు: హైదరాబాద్- కూకట్‌పల్లి	
631262037019	అలవాల దినేష్ రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్- ఐడిఎ బొల్లారం రోడ్	
720462000870	బల్లెద మధుబాబు

తేది: 05.04.2025
ప్రదేశం: చిత్తూరు, గుంటూరు, అన్నమయ్య, కాకినాడ, ఏలూరు, కృష్ణా, కర్నూలు, నంద్యాల, పల్నాడు, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీ సత్యసాయి, విశాఖపట్నం, అనంతపురం, తూర్పు గోదావరి, కోదాడ, శ్రీకాకుళం
సం/- అధీకృత అధికారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె


ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులతో సమావేశమైన జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్

నాటుసారా నిర్మూలనకు కృషి చేయాలి : జేసీ

బాపట్ల, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో నాటుసారా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్ తెలిపారు. కలెక్టరేట్‌లో శుక్రవారం నాటుసారా నిర్మూలనపై జిల్లా స్థాయి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జేసీ మాట్లాడుతూ జిల్లాలో నాటుసారా తయారు చేసే గ్రామాలను గుర్తించాలన్నారు. నాటుసారా నిర్మూలనకు గ్రామ, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని అధికారులకు చెప్పారు. ముందుగా గ్రామాలలో నాటుసారా నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో తయారీదారులపై దాడులు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పోలీసు, ఎక్సైజ్ శాఖ, అటవీశాఖాధికారులు సమన్వయంతో పని చేసి నాటుసారా నిర్మూలనకు కృషి చేయాలని చెప్పారు. నాటుసారా తయారీదారులు మానుకున్నట్లైతే వారి జీవనోపాధులు మెరుగుపర్చటానికి గిరిజన సంక్షేమ శాఖ ద్వారా బ్యాంక్ రుణాలు అందించటానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా అటవీశాఖాధికారి భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలుగుజాతికి ఆయువుపట్టు బాపట్ల

● ఏపీ మానవ వనరుల అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్ చక్రపాణి

బాపట్ల,ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : తెలుగు జాతికి ఆయువు పట్టులాంటిది బాపట్ల జిల్లా అని ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్ డి.చక్రపాణి అన్నారు. తెలుగురాష్ట్ర అవతరణకు బాపట్లలోనే పునాదులుపడ్డాయన్నారు. బాపట్ల జిల్లా తృతీయ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం బాపట్ల తాలూకా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగింది. విశ్రాంత ప్రిన్సిపాల్ డబ్ల్యు ఎజికె మూర్తి అధ్యక్షత వహించగా చక్రపాణికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలుగుసాహిత్యం ఇక్కడే వనమాలు దిద్దుకుందన్నారు. తెలుగుపద్యం బాపట్ల జిల్లాలోనే పుట్టిందన్నారు. బౌద్ధానికి పెద్దపీట వేసి ఆచార్య నాగార్జునుడి జన్మస్థలంగా బాసిల్లుతున్నది బాపట్ల జిల్లా అని ఆయన వివరించారు. కార్యక్రమంలో కమిషనర్ జి.రఘునాథరెడ్డి, సుశీల కాలేజి ఆఫ్ నర్సింగ్ కరస్పాండెంట్ పేర్లి సునీల్‌కుమార్, సెర్ఫ్ కార్యదర్శి సీహెచ్ పార్థసారధి, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు, ఉపాధ్యాయ సంఘనాయకులు గురజాల శ్రీనివాసరావు, తెలుగుపండితులు పరిమి సుబ్రహ్మణ్యం శాస్త్రి, విశ్రాంత రైల్వే ఉద్యోగి మానం అప్పారావు, నాయకులు ఉమారెడ్డి రామారావు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు జీవీ బ్రహ్మం, శ్రీహరిరావు, బందాబాబు, యాజలి భాస్కరరావు, జిట్టా కన్యాకుమారి శ్రీనివాసరావు, ధూళిపాళ్ళ శైలజ, చిత్రకారుడు జీవీ, రావూరి నరసింహవర్మ, కృష్ణారావు, సత్యనారాయణ, విశ్వేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ భవనాలు నిర్మింప చేసిన చక్రపాణిని ఘనంగా సత్కరించి సన్మానించారు.



సభలో మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్ చక్రపాణి

అసైన్డ్ జాబితా నుంచి రిజిష్టర్ భూములు తొలిగించాలి

● ఎంఎస్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సుజన్‌మాదిగ

బాపట్ల, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : అసైన్డ్ జాబితా నుంచి రిజిష్టర్ భూములను తొలిగించాలని కోరుతూ ఎంఎస్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సుజన్‌మాదిగ శుక్రవారం జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్‌కు వినతిపత్రం అందజేశారు. చీరాల మండలం కీర్తివారిపాలెంలోని మర్రి శ్రీనివాసరావుకు చెందిన రిజిష్టర్ భూములను అసైన్డ్ జాబితా నుంచి తొలిగించాలన్నారు. సర్వేనెంబరు 870లో ఎకరం 40 సెంట్లు రిజిష్టర్ భూమిని 1934లో ప్రభుత్వం నుండి వేలం ద్వారా సంక్రమించగా సదరు భూమిని మర్రి శ్రీనివాసరావు అనే రైతు కొనుగోలు చేయటం జరిగిందన్నారు. 80 సంవత్సరాలకు పైగా మూడు రిజిస్ట్రేషన్‌లు జరిగి రైతు ఆధీనంలో ఉన్న రిజిష్టర్ భూమిని అసైన్డ్ జాబితాలోకి చేర్చటం అధికారుల తప్పిదమన్నారు. దానికి రైతులను బలిచేయవద్దు అంటూ జాయింట్ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీఎస్ నాయకులు గద్దె త్యాగరాజు, కొలకలూరి విజయకుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ స్టాండ్, క్యాంటిన్ తొలిగింపు


సైకిల్ స్టాండ్, క్యాంటిన్‌ను ఎక్స్‌కవేటర్‌తో తొలగిస్తున్న చిత్రం

బాపట్ల, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల ఏరియా వైద్యశాల ప్రాంగణంలో దశాబ్దకాలంగా నిర్వహిస్తున్న సైకిల్ స్టాండ్, క్యాంటీన్‌లను శుక్రవారం తొలిగించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధార్థ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. నిర్వాహకులు వెంకట్రావు దీనిపై ఆందోళన చేశారు. కోర్టు నుంచి తనకు ఏవిధమైన ఆర్డర్ ఇవ్వకుండా మీరేవిధంగా తొలిగిస్తారంటూ నిలదీశారు. సైకిల్ స్టాండ్ నిర్వాహకుడు వెంకట్రావుకు మద్దతుగా వైసీపీశ్రేణులు వచ్చారు. దీంతో ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సపోర్ట్‌గా న్యాయవాది శ్రీనివాసరావుతోపాటు టీడీపీనాయకులు వచ్చారు. గొడవ జరిగే అవకాశం ఉండటంతో పట్టణ సీఐ ఆర్.రాంబాబు, ఎస్ఐ విజయ్‌కుమార్ సిబ్బందితో వచ్చి బందోబస్తు నిర్వహించారు. ఈవిషయమై సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధార్థను వివరణ కోరగా ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న సైకిల్‌స్టాండ్, క్యాంటీన్ తొలిగించాలని గతంలో చెప్పటం జరిగిందన్నారు. దీనిపై వారు కోర్టుకు వెళ్ళటంతో కోర్టు వారు మూడునెలల్లో ఖాళీచేయమని ఉత్తర్వులు జారీచేశారన్నారు. అలాగే అద్దెకు సంబంధించిన రూ.40 వేలు చెల్లించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం గడువు తీరటంతో రూ.40 వేలు బ్యాలెన్స్ కట్టించుకొని సైకిల్ స్టాండ్, క్యాంటిన్ తొలిగిస్తున్నామని చెప్పారు. దీనిని వ్యతిరేకిస్తూ సైకిల్ స్టాండ్ నిర్వాహకుడు వెంకట్రావు డిఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. కోర్టు ఇచ్చిన గడువు ముగుస్తున్నందున తిరిగి తాము కోర్టులో మరికొంత గడువు కావాలని పిటిషన్ వేయటం జరిగిందన్నారు. కోర్టు ఉత్తర్వులు రాకముందే ఈ విధంగా తొలిగించి తమను రోడ్డున పడవేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

టీటీడీ ఆధ్వర్యంలో శ్రీరామనవమి ఉత్సవాలు

బాపట్ల, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : టీటీడీ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రామ్ ఆఫీసర్ ఈ.అమ్మడు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, మత్స్యకార గ్రామాలలో టీటీడీ ఆర్థిక నిధులతో సమరసత సేవాఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణమైన రామాలయాలలో పసుపు, కుంకుమ, అక్షింతలు, కంకణాలను శుక్రవారం ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ, జిల్లా ధర్మప్రచారక్ జంజనం హేమశంకరరావు, చింతల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శక్తి యాప్‌పై విస్తృత అవగాహన

బాపట్ల, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శుక్రవారం శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శక్తి బృందం సభ్యులతో పట్టణ ఎస్ఐ చంద్రావతి కలిసి విద్యార్థినులకు అవగాహన కల్పించిన అనంతరం సుమారు 200 మందితో యాప్ డౌన్‌లోడ్ చేయించారు. కొందరు విద్యార్థినులను ఎంపిక చేసి వారితో వారియర్ గ్రూప్‌లను ఏర్పాటు చేసి గ్రూపు ప్రత్యేకతలను ఎస్ఐ వివరించారు. మన భద్రత మనచేతుల్లోనే ఉందని ఎస్ఐ చంద్రావతి తెలిపారు.

పట్టణంలో చైన్‌స్నాచింగ్

బాపట్ల, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని చేపల మార్కెట్ సమీపంలో మహిళ మెడలో బంగారు చైను లాక్కొన్ని ఓ వ్యక్తి పలాయనం చిత్తగించాడు. పట్టణ ఎస్ఐ చంద్రావతి తెలిపిన వివరాలు ప్రకారం రథంబజారులో నివాసం ఉంటున్న వహిదున్నీసా వడ్డీ వ్యాపారం చేస్తుంటుంది. శుక్రవారం సాయంత్రం మార్కెట్ సమీపంలో డబ్బులు వసూళ్ళకు వెళ్ళగా ఓ వ్యక్తి ఆమె మెడలో ఉన్న మూడు సవర్ల బంగారపు చైన్ లాక్కొన్ని వెళ్ళినట్లు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్ల విస్తరణకు చర్యలు చేపట్టాలి

● మంత్రి జనార్దన్‌రెడ్డిని కోరిన ఎమ్మెల్యే వేగేశన


మంత్రి జనార్దన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

బాపట్ల, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకొని రోడ్ల విస్తరణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ శుక్రవారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దనరెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే రోడ్ల పరిస్థితిని గురించి వివరించారు. ముఖ్యంగా బాపట్ల నుంచి పర్చూరు వెళ్ళే రోడ్డు, చందోలు నుంచి తెనాలి వెళ్ళే రోడ్డు, కర్లపాలెం నుంచి గణపవరం మీదగా పెదపులుగువారిపాలెం వెళ్ళే రోడ్డు, చందోలు నుంచి నిజాంపట్నం వెళ్ళే రోడ్డు, భవనంవారిపాలెం నుంచి దమ్మనవారిపాలెం మీదగా ఖాజీపాలెం వెళ్ళే రోడ్లు విస్తరించి అభివృద్ధి చేయాలని కోరారు. పెరుగుతున్న జనాభా, వాహనాల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని రోడ్లు విస్తరించాలన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

కర్లపాలెం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అర్హులైన ఐదుగురు లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి వచ్చిన చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే నరేంద్రవర్మ లబ్ధిదారులకు అందజేశారు. తుమ్మలపల్లికి చెందిన నక్కల గోపీచంద్‌కు రూ.3,24,082, మల్లారపు వాసుదేవరావుకు రూ.1,38,243, పేరలి గ్రామానికి చెందిన దబ్బకూటి నాగయ్యకు రూ.60వేలు, గణపవరం గ్రామానికి చెందిన గూడూరు శేషగిరిరావుకు రూ.50,524, కర్లపాలెం గ్రామానికి చెందిన షేక్ జమీల్లాబేగంకు రూ.47,567 చెక్కులను నరేంద్రవర్మ అందజేశారు. మండల అధ్యక్షుడు ఏహూరి భూపతిరావు, టీడీపీ పార్లమెంటరీ నాయకులు నక్కల వెంకటస్వామి, పిట్ల వసంతరెడ్డి పాల్గొన్నారు.

నీటి నమూనాలు పరిశీలించిన కమిషనర్

బాపట్ల, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని 29వ వార్డు బెస్తపాలెంలో తాగునీటి సరఫరాను కమిషనర్ జి.రఘునాథరెడ్డి సిబ్బందితో కలిసి శుక్రవారం పరిశీలించి నీటి శాంపిల్స్ సేకరించారు. వేసవి దృష్ట్యా సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా జీబీసీ రోడ్డులోని ప్రధాన రహదారి వెంట పారిశుధ్య పనులను స్వయంగా పర్యవేక్షించారు. వార్డులలో నిర్వహిస్తున్న పారిశుధ్యం గురించి శానిటరి ఇన్‌స్పెక్టర్‌లతో మాట్లాడారు. సచివాలయ పారిశుధ్య విభాగ కార్యదర్శి ప్రతిరోజు సచివాలయ పరిధిలో పారిశుధ్యం గురించి నేరుగా ప్రజలను అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ ఎస్ఎస్ఆర్ కృష్ణారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ కరుణ, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

ఏరియా వైద్యశాలకు నిధుల కొరత

బాపట్ల, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : ఏరియా వైద్యశాలకు నిధులు కొరత ఏర్పడిందని భారతీయ జనతా పార్టీ యువమోర్చా అధ్యక్షుడు నాళం నరేష్ అన్నారు. ఆయన శుక్రవారం పార్టీశ్రేణులతో కలిసి ఏరియా వైద్యశాలను సందర్శించి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధార్థను కలిసి రోగులకు కావాల్సిన సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. మార్చురీ లాకర్స్ గదులు, బాక్స్‌ల కొరత ఉందని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని రాష్ట్ర అధ్యక్షుడు మిట్ట వంశీకృష్ణను కలిసి వివరించి వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువమోర్చానాయకులు బొమ్మిశెట్టి ప్రసాద్, ఇమ్మడిశెట్టి ప్రసాద్, రాము, మారం మణి, బాలాజి, సుజిత్, సూర్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తాంధ్ర దంపతులకు ఘనసన్మానం

కర్లపాలెం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నల్లమోతువారిపాలేనికి చెందిన రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాంధ్ర సాంబశివరావును దుశ్శాలువా, పూలమాలలతో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పుట్టా ఆదిశేషారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనిక సంక్షేమ సంఘం నాయకులు షేక్ సుల్తానా, మెహబూబ్, మహమ్మద్ గౌస్, మహ్మద్ ఆయుబ్ తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు. తాంధ్ర సాంబశివరావు మాట్లాడుతూ తన గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

సమస్యలపై అధికారులు స్పందించాలి : ఎంపీపీ

పిట్టలవానిపాలెం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : గ్రామాలలో సమస్యలపై అధికారులు స్పందించాలని ఎంపీపీ దెందుకూరి సీతారామరాజు అన్నారు. మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఇటీవల ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన దెందుకూరి సీతారామరాజు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఆయా గ్రామాలకు సంబంధించిన ఎంపీటీసీలు మాట్లాడుతూ గ్రామాలలో తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం తదితర అంశాలపై దృష్టిసారించేలా చూడాలని ఎంపీపీకి తెలియజేయగా గ్రామ, మండలస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో ఐ.సత్యనారాయణరావు పర్యవేక్షించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ గోవతోటి సురేఖ, ఉప ఎంపీపీ చేబ్రోలు కృపానందం, తహసీల్దార్ డి.వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్డీ ఎ.ఏలీషాబాబు, సూపరింటెండెంట్ బి.మధుసూదనరెడ్డి, వివిధ శాఖల అధికారులు కె.భాగ్యరాజు, ఎం.రఘు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు అరుణకుమారి, రాధ, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

30 నుంచి శ్రీబగళాముఖి అమ్మవారి తిరునాళ్ళ

పిట్టలవానిపాలెం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చందోలులో ఉన్న శ్రీబగళాముఖి అమ్మవారి ఆలయంలో ఈనెల 30 నుండి మే 4వ తేదీ వరకు వార్షిక తిరునాళ్ళ మహోత్సవాలు, మే 5వ తేదిన అమ్మవారి జన్మదిన మహోత్సవం నిర్వహించేందుకు భక్తులు ఏకగ్రీవంగా తీర్మానించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి జి.నరసింహమూర్తి తెలిపారు. మండలంలోని చందోలు, కుంచలవారిపాలెం, భవనంవారిపాలెం, సంగుపాలెం, కోడూరు గ్రామపంచాయతీలకు చెందిన ఆయా గ్రామపెద్దలు సమావేశానికి విచ్చేసి వారి అభిప్రాయాలను ఆలయ అర్చకుల సమక్షంలో నరసింహమూర్తికి తెలియజేశారు. ఈనెల 25న 5 గ్రామాలకు చెందిన గ్రామపెద్దలు హాజరై తీర్మానించాలని తెలిపారు.

టీచ్‌టూల్ ఆధారంగా ఉపాధ్యాయులు బోధించాలి

బాపట్లరూరల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయులందరు టీచ్‌టూల్ ఆధారంగా విద్యార్థులకు విద్యను బోధించాలని రాష్ట్ర పరిశీలకులు చంద్రశేఖర్ అన్నారు. బాపట్ల మండలం రామ్‌నగర్, వెదుళ్ళపల్లి ప్రాథమిక పాఠశాలలో జిల్లాస్థాయి పెర్ఫార్మెన్స్ పరిశీలనలో భాగంగా చంద్రశేఖర్, అబ్రహంలింకన్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. టీచ్‌టూల్‌లోని ముఖ్యాంశాలు టీచర్ల బోధన పద్ధతిని ఎలా మెరుగుపరుస్తాయో, విద్యార్థులకు ఎలా ఉపయోగకరంగా ఉంటాయో తెలిపారు. ఎంఈవో ఎస్.నిరంజన్, ఏఎంవో మోజెష్‌లు ఇప్పటి వరకు సాధించిన ఫలితాలు బట్టి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వి.నాగరాజు, సిఆర్‌పి జాన్‌వెస్లీ, ఉపాధ్యాయులు మాధవిలత, ధనలక్ష్మీ, విశాలక్ష్మీ, సుజాత పాల్గొన్నారు.

టిప్పర్ లారీలు ఢీ : డ్రైవర్‌కు గాయాలు

కొల్లూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : గాజుల్లంక ఇసుక క్వారీ నుంచి ఇసుక నింపుకుని వస్తున్న టిప్పర్ లారీని తెనాలి వైపు నుంచి వస్తున్న మరో టిప్పర్ లారీ కొల్లూరు శివారులో శుక్రవారం ఉదయం ఢీకొంది. ఈ ప్రమాదంలో బోయపాలేనికి చెందిన ఓ టిప్పర్ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. 108 అంబులెన్స్‌లో క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు. వాహనాలు రోడ్డుపై ఢీకొనడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటంతో ఓ లారీని పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.



ఆలపాటికి శుభాకాంక్షలు

ఎమ్మెల్యే, మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు శుక్రవారం రాజేంద్ర ప్రసాద్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని గుంటూరులో జరిగిన వేడుకల్లో ఆనందబాబు పాల్గొని బర్త్ డే కేక్ కట్ చేసి ప్రేమతో ఆలపాటికి కేక్‌ను తినిపించారు.

- వేమూరు.


ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు

ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక సాయం

కొల్లూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన ఉద్యోగులు కుటుంబాలకు తహసీల్దార్ బి.వెంకటేశ్వర్లు ఆర్థిక సాయం అందజేశారు. మండల పరిధిలోని ఈపూరులో అకాల వర్షాల వల్ల తాటి చెట్టు కూలి విద్యుత్ తీగలపై పడగా దానిని తొలగించి విద్యుత్ పునరుద్ధరణకు మరమ్మతులు చేస్తుండగా ఈపూరు గ్రామ ఎనర్జీ అసిస్టెంట్ ఆకుల మహేష్, దోనేపూడి లైన్‌మన్ పి.లీలాదుర్గాశంకర్ విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కలెక్టర్ జె.వెంకటమురళి ఒక్కో కుటుంబానికి రూ.10 వేలు చొప్పున ఆర్థిక సాయం ప్రకటించగా తహసీల్దార్ బి.వెంకటేశ్వర్లు మృతుల కుటుంబ సభ్యులకు ఆ నగదును శుక్రవారం అందజేశారు. మృతదేహాలను సందర్శించి నివాళులర్పించి సంతాపం తెలిపారు.

భూ రీసర్వేతో సరిహద్దు వివాదాలకు పరిష్కారం

భట్టిప్రోలు (కొల్లూరు), ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : భూ రీసర్వేతో సరిహద్దు వివాదాలు పరిష్కారం అవుతాయని సర్పంచ్ దారా రవికిరణ్మయి అన్నారు. భట్టిప్రోలు పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన 'మీ భూమి మీ హక్కు' కార్యక్రమంలో సర్పంచ్ పాల్గొని మాట్లాడుతూ, భూ యజమానుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రీసర్వే విధానాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఆర్ఐ ఫణికుమార్ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరికరాలతో రీసర్వే చేయించి రికార్డులను ఆధునికరించి ప్రతి భూ యజమానికి న్యాయం చేసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి రీసర్వే ప్రారంభం అవుతుందని రైతులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో విఆర్వో కాళీకృష్ణ, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

నేలకొరిగిన మొక్కజొన్న

చుండూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : మరో 20 రోజుల్లో చేతికి వస్తుందన్న జొన్న, మొక్కజొన్న పంట గురువారం రాత్రి కురిసిన అకాల వర్షాలు, గాలులకు నేలవాలింది. దీంతో కౌలుదారులు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చుండూరు, మున్నంగివారిపాలెం, మోదుకూరు, వలివేరు, పెదగాదెలవర్రు, చినగాదెలవర్రులో ముదురు పంట రైతులు ఇంటికి చేర్చుకోగా లేతలు ఈ గాలులకు నేలవాలాయని, ఇప్పటికే పంట కోసం విత్తనాలు, ఎరువులు, నీటి తడులు, కూలీ ఖర్చుల కింద ఎకరాకు రూ.30 వేలు వరకు ఖర్చులు అయ్యాయని, నేలకొరిగిన పంట వలన దిగుబడులు తగ్గి నష్టపోతామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో మొక్కజొన్న వర్షానికి తడిసిపోవడంతో కల్లాలు, డొంకల్లో రైతులు ఆరబెడుతున్నారు.


నేలకొరిగిన మొక్కజొన్న పైరు, తడిచిన మొక్కజొన్న ఆరబెట్టుకుంటున్న రైతులు

బీసీ సమరభేరిని జయప్రదం చేయాలి

బాపట్ల, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : బీసీ సమరభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీసీ సమన్వయ కమిటీ జిల్లా మహిళా ఛైర్మన్ శీలం వెంకటేశ్వరమ్మ పిలుపునిచ్చారు. దీనికి సంబంధించిన పోస్టర్‌లను శుక్రవారం బహుజన సమాజ్ పార్టీ, బీసీ సమన్వయ కమిటీ నాయకులతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈనెల 11న బాపట్ల చీలురోడ్డు సెంటర్‌లో మహాత్మాజ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సర్వే సక్రమంగా నిర్వహించాలి

కర్లపాలెం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు పంచాయతీలలో నిర్వహిస్తున్న పీ 4 సర్వేను సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెంలో శుక్రవారం నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కర్లపాలెం ఈవో సునీత, ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227 99854 02292


వేపాళమ్మచెరువువద్ద కల్వర్టు నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తున్న శివప్రసాద్, కమిషనర్

రూ.4 కోట్లతో డ్రెయిన్‌లు, రహదారులు, కల్వర్టుల అభివృద్ధి

● మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్

రేపల్లె, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి) : పట్టణంలో మురుగునీరు రహదారులపై నిలవకుండా పూర్తిస్థాయిలో డ్రెయిన్లు, కల్వర్టులు అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ తెలిపారు. పట్టణంలోని పలు వార్డుల్లో రహదారులు, కల్వర్టుల నిర్మాణం, లోతట్టు ప్రాంతాల్లో సీసీ రహదారులు వేసేందుకు మున్సిపల్ అధికారులు, టీడీపీ నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ మంత్రి అనగాని సత్యప్రసాద్ రూ.4 కోట్ల నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ఈ నిధులతో పట్టణంలోని సీసీ రహదారులు, డ్రెయిన్లు, కల్వర్టులను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. వేపాళమ్మ చెరువు వద్ద మురుగునీటి పారుదలకు కల్వర్టు నిర్మాణం, లోతట్టు ప్రాంతాల్లో సీసీ రహదారులు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు, ఆర్ఐ ప్రసాద్, మున్సిపల్‌సిబ్బంది, టీడీపీ నాయకులు దేవగిరి రవి, పంతాని సాయికుమార్ పాల్గొన్నారు.

వేమూరు మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా పూర్ణకుమారి

వేమూరు, అమృతలూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా అమృతలూరుకు చెందిన మాజీ ఎంపీపీ గొట్టిపాటి జయవెంకటపూర్ణకుమారి నియమితులయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం విడుదల చేసిన రెండో జాబితాలో ఆమె పేరును ఖరారు చేశారు. ఆమె 2006 నుంచి 2011 వరకు మండల పరిషత్ అధ్యక్షురాలిగా పని చేశారు. భర్త గంగాధర్ మండల పార్టీ అధ్యక్షుడిగా, ఉమ్మడి గుంటూరు జిల్లా పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శిగా పని చేశారు. గొట్టిపాటి కుటుంబం సేవలను గుర్తించి మాజీ మంత్రి, ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఆనంద బాబు యార్డు ఛైర్మన్‌గా పూర్ణకుమారి పేరును సిఫారసు చేస్తూ ముఖ్యమంత్రికి పంపారు. దీనిపై పరిశీలించిన ముఖ్యమంత్రి పూర్ణకుమారిని ఛైర్మన్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. తనపై నమ్మకం ఉంచి తన పేరు ఖరారు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్‌కు, తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబుకు పూర్ణకుమారి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. రైతు సంక్షేమం, వ్యవసాయ రంగం అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె చెప్పారు. పార్టీలో నిబద్ధతతో పని చేస్తూ గుర్తింపు తెచ్చుకోవడంతో పాటు యార్డు ఛైర్మన్ పదవిని దక్కించుకున్న పూర్ణకుమారికి పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలిపారు.

పారిశుధ్యంపై డీపీవో అసంతృప్తి

● ఈవోపీఆర్డీపై ఆగ్రహం


డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న డీపీవో ప్రభాకరరావు

వేమూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : వేమూరు గ్రామంలో డీపీవో ప్రభాకరరావు శుక్రవారం ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పారిశుధ్య చర్యలు, డంపింగ్ యార్డు పని తీరుపై అసంతృప్తి వ్యక్తపరుస్తూ ఈవోపీఆర్డీ శేఖర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మేజర్ గ్రామమైన వేమూరులోనే పనితీరు సక్రమంగా లేకపోతే మండలంలోని ఇతర మైనర్ గ్రామాల్లో ఇంకెంత అధ్వానంగా ఉండి ఉంటుందో అని ప్రశ్నించారు. గ్రామాల్లో పర్యటించి విధి నిర్వహణ సక్రమంగా పని చేయడం లేదా అంటూ ఈవోపీఆర్డీని ప్రశ్నించారు. ప్రతి గ్రామంలో పారిశుధ్య విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. త్వరలో మరోసారి పర్యటిస్తానని పని తీరు మారకపోతే చర్యలు తప్పవని కూడా హెచ్చరించారు. పంచాయితీ కార్యాలయంలో రెండు సచివాలయాల సిబ్బంది సమావేశాన్ని ఏర్పాటు చేసి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివన్నారాయణ, సర్పంచ్ సజ్జా శ్రీలక్ష్మితిరుపతమ్మ, ఇన్‌చార్జి కార్యదర్శి నవరాణి పాల్గొన్నారు.

వేమూరులో బాబుజగ్జీవన్‌రామ్ జయంతి సభ

వేమూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : భారతరత్న డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సభ శనివారం సాయంత్రం వేమూరులోని ఆయన విగ్రహం వద్ద జరుగుతుందని జగ్జీవన్‌రామ్ యూత్ సభ్యులు పచ్చిగళ్ల అనిల్, ఆరుమళ్ల దేవరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర జీఎస్టీ కమిషనర్ పులపాక ఆనందకుమార్, గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి షాలేంరాజు, మేధావులు పాల్గొంటారని తెలిపారు.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినవి

తాళ్ళూరి వాసుకి W/o. శివ సూర్యనారాయణ, D.No: 12-13-6, పాండురంగపేట, తెనాలి, గుంటూరు, A.P. నాకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ 9019/2002 (SRO, Pedamberpeta, Hyderabad) అమృతలూరు మండలం, పాంచాళవరంలోని మా చెల్లెలు ఇంటి దగ్గర నుండి అమృతలూరు లోని జిరాక్స్ తీసుకొని వెళుతుండగా దారిలో నా యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. కావున ఎవరికైనా దొరికినచో 8125990659, 9553778554 కు తెలుపగలరు.



జీడీసీసీ ఇంచార్జి సీఈఓ ఎవరో..?

ఈ నెల 14 న అమెరికా వెళ్లనున్న సీఈఓ కృష్ణవేణి... సభా సంఘం,51 విచారణ ముందుకు సాగేదెలా



గుంటూరు సిటీ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): గుంటూరు డిస్ట్రిక్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు(జీడీసీసీ) ఇంచార్జి సీఈఓ ఎవరు అన్న విషయం పై సందిగ్ధం ఏర్పడింది. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న బ్యాంకు సీఈఓ కృష్ణ వేణి ఈ నెల 14 న అమెరికా వెళ్లనున్నట్లు తెలుస్తోంది. సుమారు మూడు నెలల పాటు ఆమె అక్కడే ఉండే అవకాశం ఉండటంతో ఇంచార్జి సీఈఓ నియామకం తప్పనిసరి అయ్యింది. ఈ నేపథ్యంలో ఇంచార్జి సీఈఓ గా ఎవరిని నియమిస్తారు అన్న దాని పై చర్చ ఆరంభం అయ్యింది. ఇప్పటికే వివిధ ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి ఇంచార్జి సీఈఓ పోస్టును ఇప్పించేందుకు కొందరు అధికారులు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారని అంటున్నారు. కోర్టు స్టే లపై ప్రమోషన్‌లు పొంది, విధుల్లో కొనసాగే వారిని తీసుకువచ్చి కీలకమైన పోస్టు లో కురోబెట్టబోతున్నారని కొందరు ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఆ మేరకు ఇప్పటికే ఫైల్ తయారు చేసినట్లు తెలుస్తోంది. ఇంచార్జి సీఈఓ ను ఎవరు నియమిస్తారు అన్న విషయం లో కూడా స్పష్టత లేదు.ఇదిలా ఉంటే సీఈఓ కృష్ణవేణి అమెరికా వెళ్తే ప్రస్తుతం ప్రభుత్వం ఆరంభించిన విచారణలపై ఆ ప్రభావం పడే అవకాశం ఉంది.బ్యాంకులో జరిగిన వందల కోట్ల రూపాయల అక్రమాలకు సంబంధించిన విచారణ లన్నీ తాత్కాలికంగా అటకెక్కే అవకాశం ఉందని అంటున్నారు.

అంతా 'సహకారమే'..

జీడీసీసీ వేదిక గా జరిగిన అక్రమాలకు సీఈఓ కేంద్ర బిందువు గా ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కృష్ణవేణి సీఈఓ గా వచ్చిన తర్వాత వైసీపీ నేతలు బ్యాంకును ఇష్టానుసారంగా దోచుకున్నారన్న వాదన బలంగా వినిపిస్తోంది. ఉమ్మడి జిల్లాలోని 42 జీడీసీసీ శాఖల్లో ఇబ్బడిముబ్బడిగా అక్రమాలు జరగటానికి ఉన్నతాధికారుల ప్రోత్సాహం ఎక్కువగా ఉందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. జీడీసీసీ ఆవిర్భావ చరిత్రలోనే జరగనన్ని అక్రమాలు గత ఐదేళ్ల లో జరిగాయి. అప్పటి వైసీపీ ప్రభుత్వం అక్రమాలన్నిటినీ చూస్తూ కాలం వెళ్లదీసింది. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్యాంకు అక్రమాలపై వచ్చిన ఫిర్యాదులను విచారించేందుకు చర్యలు ఆరంభం అయ్యాయి .ఇప్పటికే ప్రభుత్వం సెక్షన్ 51 విచారణ ఆరంభించింది.తాజాగా మార్చి 20 వ తేదీన సభా సంఘం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం అసెంబ్లీ లో ప్రకటించటం జరిగింది. రేపో, మాపో విచారణ ఆరంభం కానుండగా సీఈఓ సెలవుపై అమెరికా వెళ్ళేందుకు ఏ అధికారి అనుమతి ఇచ్చారు అన్న ప్రశ్నకు సమాధానం లేదు. కీలకమైన సమయంలో ఆరోపణలు ఉన్న అధికారులకు ఎక్కువ కాలం సెలవు ఇవ్వాలంటే ప్రభుత్వ అనుమతి కూడా తప్పనిసరి అన్న నిబంధనలు కూడా ఉన్నాయి.అయినా సీఈఓ అమెరికా పర్యటన కు అనుమతి ఇవ్వడం పై కూడా వివాదం చెలరేగింది.

సెక్షన్ 51 విచారణ ఏమయ్యింది ?

జీడీసీసీ అక్రమాలపై జరుగుతున్న విచారణలు అన్నీ మొక్కుబడిగానే సాగుతున్నాయి. సీఐడీ, సీబీఐ విచారణ జరిగితే తప్ప నిజాలు నిగ్గు తేలతాయనే వాదన లేకపోలేదు. ఈ నేపథ్యంలో కొద్ది నెలల క్రితం సహకార శాఖ ఉన్నతాధికారులు బ్యాంకు అక్రమాలపై సెక్షన్ 51 కింద విచారణకు ఆదేశించారు. అయితే అసలు ఆ విచారణ ఆరంభం అయ్యిందా లేదా అన్న దానిపై ఏ విధమైన సమాచారం బయట ప్రపంచానికి తెలియదు. విచారణ అధికారి అక్కడకు ఇక్కడకు వచ్చిన దాఖలాలు కూడా లేవని పలువురు చెబుతున్నారు.





ముట్లూరు - లేమల్లెపాడు గ్రామాల మధ్య అకాల వర్షానికి తడిచి ముద్దయిన మిర్చి కల్లాలు, పెదనందిపాడు వద్ద మొక్కజొన్న కల్లాలపై నిలిచిన వర్షపు నీరు

మిర్చి రైతులను భయపెట్టిన చిరుజల్లులు

- అర్ధరాత్రి 1 గంట సమయంలో యార్డు పరిసరాల్లో వర్షం
- అప్రమత్తమై టార్పాలిన్ పట్టాలను కప్పేసిన రైతులు

గుంటూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): అసలే మిర్చికి ధర లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న రైతులను అకాలవర్షం భయపెట్టింది. గురువారం అర్ధరాత్రి దాటాక మిర్చియార్డు పరిసర ప్రాంతాల్లో నాలుగైదు నిమిషాల పాటు కురిసిన చిరుజల్లులతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మిర్చి తడిసి పాడైపోతుం దేమోనని టార్పాలిన్ పట్టాల కోసం పరుగులు తీశారు. మరోవైపు యార్డు సిబ్బంది మైకులో పదేపదే మిరపకాయల టిక్కీలను టార్పాలిన్ పట్టాలతో కప్పాలని ప్రకటనలు చేయడంతో కమీషన్ దుకాణాల వెలుపల అన్‌లోడింగ్ చేసిన వాటిపై పట్టాలు కప్పారు. అలానే కొన్ని టిక్కీలను షెడ్ల కిందకు చేర్చి తడవకుండా చూశా రు. అయితే ఐదు నిమిషాల వ్యవధిలోనే వర్షం నిలిచిపోవడంతో రైతాంగం ఊపిరి పీల్చుకొన్నది.

మిర్చియార్డుకు రోజులానే శుక్రవారం ఉదయం విక్రయాల కోసం గురువారం రాత్రి ఏడు గంటల సమయం నుంచే మిర్చి టిక్కీలతో రైతులు పెద్ద సంఖ్యలో వచ్చారు. మొత్తంగా 1,13,955 టిక్కీలు వచ్చాయి. కమీషన్ దుకాణాల వద్దకు వచ్చిన టిక్కీలలో చాలా వరకు షెడ్ల కింద అన్‌లోడింగ్ చేయించారు. ఖాళీ లేని దుకాణాల ఎదుట కొన్ని టిక్కీలను దిగుమతి చేశారు. వర్ష సూచన తెలంగాణ, రాయలసీమ జిల్లాలకు ఐఎండీ సమాచారం జారీ చేసింది. కోస్తాంధ్రకు ఎలాంటి హెచ్చరిక లేకపోవడంతో వర్షం గురించి ఎవరూ ఆలోచన చేయలేదు. అలాంటిది అర్ధరాత్రి దాటాక ఒక్కసారిగా వాతావరణం మారిపోయి చిరుజల్లులు రావడం రైతులను తీవ్ర మనోవేదనకు గురి చేసింది. ఎలాంటి నిరీక్షణ లేకుండా వెనువెంటనే యార్డులోకి లారీలు, ట్రాక్టర్లు, ఆటోలు మిర్చి టిక్కీలతో ప్రవేశించేందుకు వీలుగా నల్లపాడు రోడ్డులో అన్ని గేట్లను తెరిచారు. దీంతో వాహనాలు వేగవంతంగా యార్డులోని కమీషన్ దుకాణాలకు చేరుకొన్నాయి. బుధ, గురువారంలలో వచ్చిన మిరపకాయల్లో తేమ శాతం అధికంగా ఉన్న వాటిని యార్డులోనే ఆరబోశారు. వాటిని మాత్రం టార్పాలిన పట్టాలు కప్పి తడవకుండా చూశారు. కోల్డ్‌స్టోరేజ్‌ల వద్ద కూడా మిర్చి టిక్కీలు తడవకుండా యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకొన్నాయి. వర్షం మరి కాసేపు కురిసి వుంటే రైతులకు తీవ్రంగా నష్టం జరిగివుండేదని వ్యాపారవర్గాలు తెలిపాయి. ప్రకృతి విపత్తులు సంభవించే సీజన్ దృష్ట్యా యార్డులో టార్పాలిన్ పట్టాలను సంసిద్ధంగా ఉంచాలని రైతులు, వ్యాపారస్థులు మార్కెటింగ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.



పట్టాల పంపిణీల అనంతరం భోజనం చేస్తున్న ప్రజలు

పేదలకు పట్టాభిషేకం

(5వ పేజీ తరువాయి)

గెలుచుకోవాలనుకున్నానన్నారు. ఏ సంఖ్యతో ఓడిపోయానో దానిపక్కన ఇంకో సున్నా ఉండేలా గెలవాలని లక్ష్యంగా పెట్టుకుని పనిచేసి అంతకుమించి సాధించానన్నారు. మొత్తం 26 రకాల సంక్షేమ కార్యక్రమాలతో నియోజకవర్గ ప్రజలకు గత ఐదేళ్ల నిరంతరాయంగా సేవలు అందించడంతో నన్ను గొప్పగా ఆశీర్వదించారన్నారు. రెండున్నర దశాబ్దాల కలగా మిగిలిపోయిన శాశ్వత ఇంటిపట్టాలను అందించాలని ఎన్నికల ప్రచారంలో ప్రజలు కోరారన్నారు. మూడు విడతలుగా ఇంటిపట్టాలను అందిస్తానని నాడు మాటిచ్చానని ఆ ప్రకారం మొదటి విడతగా మూడు వేలమందికిపైగా పట్టాలను పంపిణీ చేయిస్తున్నట్లు తెలిపారు. అటవీ, దేవదాయ, రైల్వే భూముల విషయంలో చిక్కుముడులున్నాయని, కొంత సమయం పట్టే అవకాశం ఉందన్నారు. మంత్రివర్గ ఆమోదం తీసుకుని మరీ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తున్నట్లు చెప్పారు. అవినీతికి తావు లేకుండా ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఓ యజ్ఞంగా చేపట్టామన్నారు. గత ఎన్నికల సందర్భంలో కుప్పం కన్నా మంగళగిరి వెనుకబడి ఉందని చంద్రబాబు హెచ్చరించగా కుప్పం కన్నా మంగళగిరిలో తనకు ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని ఆనాడు చెప్పానన్నారు. అయితే అప్పట్లో అందరూ ఎగతాళి చేశారని, భారీ మెజారిటీతో తనను చంద్రబాబు అభినందించారని చెప్పారు.

మెజార్టీ బలంతోనే..

నాకు ఎంత ఎక్కువ మెజారిటీ ఇస్తే అంత బలమొస్తుందని ఆనాడే చెప్పానని, మంగళగిరికి వంద పడకల ఆస్పత్రి కావాలని కేబినెట్‌లో అడిగితే ఎవరూ కాదనలేకపోయారన్నారు. లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి నిధులు అడిగినా ఎవ్వరూ కాదనలేదన్నారు. భూగర్భ డ్రెయినేజీ, భూగర్భ గ్యాస్, భూగర్భ పైప్‌లైన్లు చివరకు భూగర్భ కరెంట్ పనులు వచ్చే రెండు నెలల్లో ప్రారంభిస్తామని లోకేశ్ తెలిపారు. వంద పడకల ఆస్పత్రికి 13న శంకుస్థాపన చేస్తామన్నారు. మంగళగిరిలో పార్కులు, చెరువుల అభివృద్ధితోపాటు కల్యాణమండపాలు, జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు, చేనేత పార్కు, చేనేత క్లస్టర్లకు సంబంధించి నేనిచ్చిన ప్రతీ హామీలను ఆచరణలో చేసి చూపిస్తానని తెలిపారు.

నామినేటెడ్ జాతర

(5వ పేజీ తరువాయి)

అభినందనలు తెలిపారు.

వరించిన పదవులు

బాపట్ల జిల్లా పరిధిలోని వేమూరు ఏఎంసీ చైర్మన్ పదవి అమృతలూరుకు చెందిన మాజీ ఎంపీపీ గొట్టిపాటి జయవెంకట పూర్ణకుమారిని వరించింది. రేపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి మత్తి అనురాధ(జనసేన)కు దక్కింది. కూచినపూడి ఏఎంసీ చైర్మన్ పదవి నిజాంపట్నం మండల టీడీపీ అధ్యక్షుడైన ఓగిబోయిన వెంకటయాదవ్(బీసీ)ను వరించింది. పర్చూరు ఏఎంసీ గుంజి వెంకట్రావు(బీసీ), చీరాల మార్కెట్ కమిటీ చైర్మన్ కౌతారపు జనార్దన్‌రావు(బీసీ), అద్దంకి నియోజకవర్గ పరిధిలోని సంతమాగులూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి తేలప్రోలు రమేష్‌లను వరించింది. ప్రపంచంలోనే పసుపునకు ప్రసిద్ధి చెందిన దుగ్గిరాల వ్యవసా యమార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఉన్నం ఝాన్సీరాణి నియమి తులయ్యారు. టీడీపీలో వివిధ హోదాల్లో కొనసాగిన ఝాన్సీ సేవలను గుర్తించిన అధిష్ఠానం యార్డు చైర్మన్‌గా అవకాశం కల్పించింది. పల్నాడు జిల్లా పరిధిలోని రొంపిచర్ల మార్కెట్ యార్డు చైర్మన్‌గా కొనకంచివారిపాలెం గ్రామానికి చెందిన మొండితోక రాణి నియమితులయ్యారు. ఈపూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి జరపల రాములుభాయ్‌ను వరించింది. వినుకొండ మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని నూజెండ్ల మండలం తలార్లపల్లి గ్రామానికి చెందిన మీసాల మురళీకృష్ణయాదవ్‌ను వరించింది.

వీవీఐటీలో 23 చిత్ర బృందం సందడి

పెదకాకాని, నరసరావుపేట టౌన్‌ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): యువ నటుడు తేజ రాయపాటి, తన్మయి ప్రధాన పాత్రలలో మల్లేశం ఫేమ్ రాజ్, రాచకొండ దర్శకత్వంలో స్టూడియో 99, స్పిరిట్ మీడియా పతాకంపై నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందించబడిన చిత్రం ' 23'. ఈ చిత్రం త్వరలో విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర బృందం వీవీఐటీ విశ్వవిద్యాలయాన్ని శుక్రవారం సందర్శించింది. ఈ కార్యక్రమంలో హీరో తేజ, హీరోయిన్ తన్మయి, డైరెక్టర్ రాజ్, డాక్టర్ రాయపాటి మమత, యాంకర్ దీప్తి నల్లమోతు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రాజ్ రాచకొండ మాట్లడుతూ తెలిసి తెలియక జీవితంలో చేసే చిన్న చిన్న తప్పులు పెద్ద నేరాలుగా మారుతాయని అటువంటి తప్పులను ఎలా సరిదిద్దుకోవాలి లేదా తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా ఉన్నతంగా ఎలా జీవించాలనే సందేశాన్ని ఈ చిత్రం అందిస్తుందని తెలిపారు. హీరో తేజ మాట్లడుతూ ఈ చిత్రం సోషల్ మెసేజ్తో పాటు స్నేహం, ప్రేమ అంశాలపై రూపొందించడం జరిగిందనీ ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలసి గీతాలాపన, నృత్యాలు, సెల్ఫీలతో సందడి చేశారు.

నరసరావుపేట కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో సినీ నటుల సందడి

నరసరావుపేట పట్టణంలోని కృష్ణవేణిడిగ్రీ కళాశాలలో సినీ నటులు శుక్రవారం సందడి చేశారు. 23 మూవీ ప్రి రిలీజ్ ఈవెంట్‌ను చిత్ర బృందం నిర్వహించింది. ఈ సినిమా హీరో రాయపాటి తేజ మాట్లాడుతూ 23 చిత్రం మొదటి సినిమా అని చెప్పారు. మా శ్రేయోభిలాషి అయిన కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు సమక్షంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.



గుంటూరులోని ప్లాటినోస్ థియేటర్ ప్రసంగిస్తున్న హీరో తేజ, హీరోయిన్ తన్మయి

మహోన్నతుడు పుచ్చలపల్లి

- జాతీయస్థాయి నాటికల పోటీల్లో వక్తలు
- సజ్జాజు బాలచందర్‌కు పుచ్చలపల్లి కళాపురస్కారం

యడ్లపాడు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): తన జీవితాన్ని సమాజసేవకు అంకితం చేసిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని కమ్యూనిస్టు నాయకులు, కళా నిలయం సభ్యులు తెలిపారు. యడ్లపాడులోని పుచ్చలపల్లి సుందరయ్య కళా ప్రాంగణంలోని ఎంవీ చౌదరి కళావేదికపై పుచ్చలపల్లి సుందరయ్య కళా నిలయం 22వ జాతీయ స్థాయి నాటికల పోటీలు శుక్రవారం రాత్రి అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రంగస్థలానికి దశాబ్దాలుగా సేవలందించిన గుంటూరు సంస్కృతి వ్యవస్థాపకుడు సజ్జాజు బాలచందర్‌ను పుచ్చలపల్లి సుందరయ్య కళాపురస్కారంతో సత్కరించారు. బాలచందర్ జీవితగ్రంథాన్ని ఆజోవిభో కుందాళం ఫౌండేషన్ ఆచార్య అప్పాజోస్యుల సత్యన్నారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మత్తవరపు అరుణకుమారి, సురేష్‌బాబు, రచయితలు వీ మృత్యుంజయరావు, నటుడు రచయిత జరుగుల రామారావు, గుంటూరు కళాపరిషత్ అధ్యక్షుడు పీవీ మల్లికార్జునరావు, కవిరాజు సాహితీసమితి అధ్యక్షుడు ఆలోకం పెదబ్బయ్య, ప్రజాగాయకుడు పీవీ రమణ, ప్రజానాట్యమండలి జిల్లా మాజీ కార్యదర్శి నూతలపాటి కాళిదాసు, కళానిలయం అధ్యక్షుడు డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు, ఉపాధ్యక్షుడు జరుగుల శంకరరావు, కార్యదర్శి రామారావు, నిర్వాహకులు జరుగుల శంకరం, ముత్తవరపు పద్మారావు, నూతలపాటి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



బాలచందర్‌కు పుచ్చలపల్లి సుందరయ్య కళాపురస్కారాన్ని అందజేస్తున్న నిర్వాహకులు

సమకాలీన పరిస్థితులకు అద్దం పట్టిన ప్రదర్శనలు

నాటికల పోటీల్లో తొలిరోజు మూడు నాటికలను ప్రదర్శించారు. గ్రామీణ వైద్యంలో మార్పు తేవాలనే సందేశంతో 'చిగురు మేఘం' నాటికను అమరావతి ఆర్ట్స్ గుంటూరువారు ప్రదర్శించారు. ఈ నాటికను కావూరి సత్యన్నారాయణ రచించగా, ఏపూరి హరిబాబు దర్శకత్వం వహించారు. పెద్దల జ్ఞానానికి మించిన జ్ఞానం ఏదీ లేదంటూ సాగే నాటిక 'కిడ్నాప్'ను ఉషోదయ కళానికేతన్ కట్రపాడు వారు ప్రదర్శించగా ఈ నాటికను చెరుకూరి సాంబశివరావు రచించి, దర్శకత్వం వహించారు. విడాకులు సమస్యకు పరిష్కారం కాదని తెలియచేస్తూ 'విడాకులు కావాలి' నాటికను అరవింద ఆర్ట్స్ తాడేపల్లి వారి ప్రదర్శించారు. ఈ నాటికను వల్లూరి శివప్రసాద్ రచించగా, గంగోత్రి సాయి దర్శకత్వం వహించారు.



చిగురు మేఘం నాటికలోని ఓ దృశ్యం

తెనాలి పుర పీఠంపై కూటమి కన్ను

- చైర్‌పర్సన్ పదవి కోసం టీడీపీ పావులు
- వైసీపీని వీడిన కొందరు కౌన్సిలర్లు
- అవిశ్వాసంతో గెలుపునకు అడుగులు
- కలసిరానున్న ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ఓట్లు



తెనాలి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): కూటమి నేతలు.. సార్వత్రిక ఎన్నికల్లో అడ్రసు లేకుండా వైసీపీని తుడిచేశారు. ఇటీవల స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ఎక్కువ శాతం పదవులను కైవసం చేసుకున్నారు. ఈ పరిస్థితుల్లో తెనాలి మున్సిపాలిటీని కైవసం చేసుకునేందుకు కన్నేశాయి. ఇప్పటికే వైసీపీ గూటినుంచి టీడీపీ, జనసేన పార్టీల్లోకి వైసీపీ కౌన్సిలర్లు కొందరు చేరారు. మరికొందరిని లాగేసేకుంటే మున్సిపల్ పీఠం దక్కుతుందని కూటమి నేతలు ప్రయత్నాలను ముమ్మరం చేశారని తెలుస్తోంది. గత ఎన్నికల్లో తెనాలి మున్సిపాల్టీలో 40 వార్డులకు 32 కౌన్సిలర్ స్థానాలను వైసీపీ గెలుచుకుంటే, 8 స్థానాలను టీడీపీ దక్కించుకుంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు, కూటమి ప్రభుత్వం వచ్చాక టీడీపీలోకి ఒకరు, జనసేనలోకి ముగ్గురు చేరారు. మరో ఇద్దరు కౌన్సిలర్ల భర్త, తండ్రి జనసేన కండువా కప్పుకున్నారు. మరో ఏడుగురు టీడీపీ, జనసేనలోకి చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆ పార్టీల నేతలు చెబుతున్నారు. ఇవన్నీ జరిగితే కౌన్సిల్‌లో కూటమి బలం 23కి చేరినట్లే. ఒకవేళ వీరిలో ఎవరైనా జారుకున్నా, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ ఓట్లు కూడా కూటమికి కలసిరానున్నాయి. వైసీపీ కౌన్సిలర్లు సానుకూలంగా ఉండటంతో చైర్‌పర్సన్ పీఠాన్ని పడగొట్టటం సునాయాసమే అవుతుందనేది కూటమి నేతల ఆలోచన. వైసీపీలోని కీలక నాయకులు కూడా టీడీపీ కండువా కప్పుకోవడానికి సిద్ధపడినట్లు సమాచారం. అదే జరిగితే కౌన్సిల్లో కొద్దిమంది మినహా మొత్తం కూటమి చేతుల్లోకి వచ్చినట్లే. అయితే అవిశ్వాసం పెట్టాల్సిన పరిస్థితి వస్తుందా! లేక పార్టీల చేరికలతోనే కూటమి ఖాతాలోకి తెనాలి మున్సిపాలిటీ చేరిపోతుందా అనేది చూడాల్సిందే. ఈ కొద్దికాలానికి మున్సిపల్ పీఠం ఎవరి ఖాతాలో ఉంటే ఏమిటని? ఎన్నికలు ముందుంచుకుని ఈ తొందరపాటు వద్దంటూ కూటమి పెద్దల్లో కొందరు హితవు పలుకుతున్నారు.

ఆలోచనలో పడిన చైర్‌పర్సన్..

వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు చైర్‌పర్సన్ పీఠం చెరిసగం కింద ఇద్దరికి ఒప్పందం కుదిరింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఒప్పందం ప్రకారం గడువు ముగిసింది. దీంతో తాడిబోయిన రాధికకు రెండో దఫా కింద చైరపర్సన్ పీఠం దక్కింది. అయితే ప్రస్తుతం కూటమి నేతలు పావులు కదుపుతుండటంతో వారూ ఆలోచనలో పడినట్లు సమాచారం. రెండో దఫాకింద పదవి వచ్చినా తక్కువ కాలమే కావడంతో దానిని వదిలిపెట్టి వెళ్లడానికి వారూ సిద్ధంగా లేరనేది సమాచారం. అయితే కూటమి మద్దతు ఉంటే తమ పదవి పదిలంగా ఉంటుందన్న ఆలోచనతో వారు ఎత్తుకు పైఎత్తులు వేసే పనిలో ఉన్నట్లు సమాచారం. ఊహాగానాల ప్రకారం చైర్‌పర్సన్ రాధిక కుటుంబం టీడీపీ కానీ, జనసేనలోకి కానీ చేరితే పదవి ఉంటుందన్న హామీ ఆ నేతల నుంచి రావాల్సి ఉంది. అయితే అది ఎంతవరకు సఫలం అవుతుందనేది సందేహమే. అయితే ఈ ఊహాగానాలపై స్పందించటానికి మాత్రం ఆమె సుముఖత చూపలేదు.

రూ.కోట్లు కొట్టేసినా.. కేసులతో సరి

(5వ పేజీ తరువాయి)

శిరిపురం లేఅవుట్‌లో ఆగిపోయిన ఇళ్లు



నగదు ఇచ్చారో కూడా అంతుబట్టని విషయం. ఒక్క ఉదాహరణ చూస్తే, పేదల సొమ్ము ఎంత అప్పనంగా దోచిపెట్టారనేది అర్థమవుతుంది. తెనాలిలో పెదరావూరు, శిరిపురం లేఔట్లలో ఇళ్లు నిర్మిస్తున్న ఓ కాంట్రాక్టర్‌కు ఒకేసారి రూ.55 లక్షలు అడ్వాన్స్‌గా చెల్లించేశారు. అయితే ఆయనకు అప్పగించిన రెండింటిలో ఒక బ్లాక్ కింద లబ్ధిదారులు రూ.25 లక్షలు, రెండో బ్లాక్ కింద రూ.18 లక్షలు చెల్లించారు. కాంట్రాక్టర్‌కు లెక్కాపత్రం లేకుండా రూ.55 లక్షలు ముందస్తుగా ఇచ్చేశారు. కానీ అతను ఇళ్ల నిర్మాణమే చేయలేదు. లబ్ధిదారుల నుంచి వసూలు చేసిన సొమ్ముతో పాటు అదనంగా ఇచ్చిన నగదును ఇంతవరకు రికవరీ చేయలేదు. ఇదే తరహాలో మరో ఐదుగురు కాంట్రాక్టర్ల పరిస్థితి ఉన్నా అధికారులు చర్యలు సున్నానే. ఈ ఒక్క పట్టణ పరిధిలోనే రూ.3.5 కోట్లు కాంట్రాక్టర్‌లకు అప్పనంగా ఇచ్చేశారు. వీరిలో కొందరు పనులు చేస్తే, మరికొందరు అసలు పత్తాలేకుండా పోయిన పరిస్థితి ఉంది.

రాక్రీట్ సంస్థ దోపిడీపై చర్యలు లేనట్టేనా

గుంటూరు నగరం, పేరేచర్ల వంటి మరికొన్ని లేఔట్లలో అప్పటి వైసీపీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి బంధువులకు చెందినదిగా చెప్పుకొచ్చిన రాక్రీట్ అనే సంస్థకు 5,452 ఇళ్ల నిర్మాణాన్ని వైసీపీ సర్కారు అప్పగించింది. అయితే ఇళ్ల నిర్మాణాలు చేయకపోవడంతో అప్పటి గుంటూరు కలెక్టరు హెచ్చరించడంతో పాటు డబ్బు తిరిగి చెల్లించకుంటే కటకటాల వనక్కు నెడతామని హెచ్చరించారు. అంటే పేదల ఇళ్ల పేరిట ఆ సంస్థ దోపిడీ ఏమేర ఉందనేది అర్థమవుతుంది. వైసీపీ హయాంలోనే కలెక్టర్ సీరియస్ అయితే, కూటమి ప్రభుత్వం వచ్చాక చర్యలు లేకపోవడం విస్తు కలిగిస్తుందని లబ్ధిదారులు అంటున్నారు. ఒక్కో లబ్ధిదారు నుంచి రూ.50 వేలు, రూ.60 వేలు, రూ.70 వేలు వంతున 4,321 ఇళ్లకు రూ.26.4 కోట్లను ఆ సంస్థ చేతిలోపెట్టారు. అయితే ఆ సంస్థ కేవలం 1131 ఇళ్ల మాత్రమే నిర్మించగా, మరో వెయ్యి వరకు వివిధ దశల్లో ఉన్నాయి. ఎక్కువ శాతం పునాదుల దశలోనే ఆగిపోయాయి. అయినా రూ.26.4 కోట్లలో ఎంత రికవరీ చెయ్యాలనే లెక్కలు కాగితాలకే పరిమితమయ్యాయి. ఇదే తరహాలో చాలా మండల కేంద్రాల్లోనూ స్థానిక వైసీపీ నేతలకు కాంట్రాక్టర్ ముసుగు కప్పి అప్పట్లో జనం సొమ్ము దోచిపెట్టారు.

సేద్యానికి దక్కిన అరుదైన గౌరవం

- దేశంలోని ప్రధాన లైబ్రరీల్లో బాపట్ల వ్యవసాయ కళాశాల చరిత్ర పుస్తకాలు
- ఢిల్లీ పబ్లిక్ లైబ్రరీ సహా మరో మూడు చోట్ల



లైబ్రరీల్లో ఉంచిన పుస్తకాలివే

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

బాపట్ల వ్యవసాయ కళాశాలలో విద్యనభ్యసించి అనేక రంగాలలో ఖ్యాతి గాంచిన వారి విజయగాథలతో పాటు ఏజీ కళాశాల చరిత్రను కూడా నాలుగు పుస్తకాల రూపంలో పూర్వ విద్యార్థులు గతంలోనే అందుబాటులోకి తెచ్చారు. ఈ పుస్తకాలకు అరుదైన గౌరవం దక్కింది. ఢిల్లీలని పబ్లిక్ లైబ్రరీతో పాటు చెన్నైలోని కన్నెమెర, ముంబైలోని సెంట్రల్, కోల్‌కతాలోని నేషనల్ లైబ్రరీల్లో ఆ పుస్తకాలను ఉంచుతున్నట్లు కేంద్ర గ్రంథాలయ సమాచార విభాగం శుక్రవారం ఓ అధికారిక ప్రకటనలో తెలిపింది. వెలుతురు తోవలు, వెలుగుపూలు, వెలుగుదివ్వెలు, ఒక నేల అనేక ఆకాశాలు అనే నాలుగు సంకలనాలు దేశంలోనే పేరెన్నిక గల గ్రంథాలయాల్లో అందుబాటులో ఉండే ఖ్యాతిని దక్కించుకున్నాయి. ఈ ఘనత దక్కడం పట్ల బాపట్ల వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థి 1980 బ్యాచ్‌కు చెందిన గోపిచంద్ హర్షం వ్యక్తం చేశారు

పారదర్శకంగా ఏఎన్‌యూ బీఈడీ ప్రయోగ పరీక్షలు

సమన్వయకర్త ఆచార్య ఎం.సుబ్బారావు



పెదకాకాని, ఏప్రిల్ 4(ఆంధ్ర జ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవి ద్యాలయం పరిధిలో బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ (బీఈడీ) ప్రయో గ పరీక్షలు పారదర్శకంగా జరు గుతున్నాయని ఏఎన్యూ పీజీ, ప్రొఫెషనల్ కోర్సుల సమన్వ యకర్త ఆచార్య ఎం. సుబ్బారావు శుక్రవారం తెలిపారు. పరీక్షలు జరిగే తీరును ఎప్పటికప్పుడు తనిఖీ చేయిస్తూ పరీక్షలు సమర్థవంతంగా జరగటానికి తగు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రయోగ పరీక్షల సమయంలో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల నుంచి నగదు వసూలు చేస్తున్నట్లుగా నేటికీ తమకు ఎలాంటి ఫిర్యాదులు అంద లేదని, దీంతోపై విద్యార్థులు ఎవరైనా తమకు ఫిర్యాదు చేస్తే కళాశాలలపై కఠిన చర్యలు తీసు కుంటామని సూచించారు. తనిఖీ బృందాల నియామకంలో అధ్యాపకుల పనితీరును ప్రామా ణికంగా తీసుకుంటున్నామని, ఎవరిపైనైనా ఆరోపణలు వచ్చి నిరూపణ అయితే, అలాంటి అధ్యాపకులను తనిఖీ బృందాల నుంచి తొలగించడానికి కూడా వెనుకాడబోమని తెలిపారు. ఇటీవల జరిగిన బీఈడీ థియరీ పరీక్షల ప్రశ్నపత్రం లీకేజ్ సమాచారం తెలియగానే రాష్ట్ర ప్రభుత్వంతో పాటు విశ్వవిద్యాలయం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రశ్నాపత్రం లీక్ చేసి న వారిపై పోలీస్ కేసు నమోదు చేయించాము. ఆ పరీక్షను రద్దుచేసి మరలా నూతన ప్రశ్నాపత్రంతో పరీక్షను సమర్థంగా నిర్వహించి బీఈడీ పరీక్షలతో పాటు విశ్వవిద్యాలయం ప్రతిష్టను కాపాడామని వివరించారు. విశ్వవిద్యాలయం పరిధిలోని కొన్ని బీఈడీ కళాశాలలకు ఎన్సీటీఈ జారీ చేసిన నోటీసులకు, తాము నిర్వహిస్తున్న బీఈడీ థియరీ, ప్రయోగ పరీక్షలకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. బీఈడీ ప్రయోగ పరీక్షలను ఎప్పటికప్పుడు తాను పర్యవేక్షించడంతో పాటు తనిఖీ బృందాల చేత తనిఖీ చేయిస్తూ పరీక్షల్లో అక్రమాలకు తావు లేకుండా, పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ఉపాధ్యాయ విద్య ద్వారా విద్యార్థుల బంగారు భవిష్యత్తు తీర్చిదిద్దేలా పరీక్షలను నిర్వహిస్తున్నామని సమన్వయకర్త సుబ్బారావు పేర్కొన్నారు.



వేమవరం వద్ద గ్రానైట్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంలో మంత్రి రవికుమార్

పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం చేయూత

బల్లికురవ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుకు చేయూత నిస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని వేమవరం గ్రామంలో టీడీపీ బల్లికురవ మండల నాయకులు మలినేని గోవిందరావుకు చెందిన హరి బాలాజీ గ్రానైట్ ఫ్యాక్టరీని మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలి పోయాయని, నేడు కూటమి ప్రభుత్వం వచ్చాక రోజు రోజుకు పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తున్నాయని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కూడా పెరిగాయని తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి అనుమతులు వెంటనే ఇప్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మలినేని గోవిందరావు, కొండేటి ఇజ్రాయల్, పోగుల శేఖర్, అమరనేని కాశీ విశ్వనాథం, గొట్టిపాటి మారుతి, శంకర్, ఆళ్ల చంద్రమౌళి, దేవినేని శివయ్య, లేమాటి హనుమంతు రావు, గొట్టిపాటి ఆదిబాబు, తదితరులు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

నూతన వ్యూహాలతో ముందుకుసాగాలి

● కుప్పం నియోజకవర్గ ముఖ్య నేతలతో ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : నూతన వ్యూహాలతో ముందుకు సాగడం, పార్టీ భవిష్యత్తు ప్రణాళికలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం మంగళగిరిలో కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సెమినార్‌లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో నవ్యాంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. కార్యకర్తలు, నాయకుల సమన్వయ కృషి వల్ల పార్టీ విజయపథంలో ముందుకు సాగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబును అందించిన ఘనత కుప్పం నియోజకవర్గ ప్రజలదేనన్నారు. రోజుకు 20 గంటలు పనిచేసే ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కడేనని ఈసందర్భంగా ఏలూరి కొనియాడారు.



కొల్లావారిపాలెంలో ఎత్తిపోతల పథకాన్ని పరిశీలిస్తున్న ఇంజనీరింగ్ అధికారులు

ఎత్తిపోతల పథకాల పరిశీలన

కొల్లావారిపాలెం(పర్చూరు), ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు చేయించి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి రైతులకు ఆరుతడులు అందించటమే లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దృష్టిసారించారు. అందులో భాగంగా విశ్రాంత ఇంజనీరింగ్ అధికారుల నేతృత్వంలో ఎత్తిపోతల పథకాలను పరిశీలించే విధంగా కార్యాచరణ రూపొందించారు. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కొల్లావారిపాలెం వెంకట రమణ ఎత్తిపోతల పథకాన్ని స్థానిక నాయకులు కొల్లా చంద్రం, రైతులతో కలసి పరిశీలించారు. మరమ్మతులకు కావలసిన ప్రతిపాదనలను తయారు చేసి ఎమ్మెల్యే ఏలూరికి అందజేయన్నుట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

న్యాయవాద గుమస్తాల సంఘం నూతన కార్యవర్గం

అద్దంకి, ఏప్రిల్4(ఆంధ్రజ్యోతి): అద్దంకి కోర్టు న్యాయవాద గుమస్తాల సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కంకణాల ప్రియతమ్, ఉపాధ్యక్షుడిగా విప్పర్ల శ్రీనివాసరావు, సెక్రటరీగా ఉసురుపాటి అనిల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. న్యాయవాది పంచాగ్నుల రమేష్ తదితరులు హాజరయ్యారు.



శ్రీనివాసరావు



అనిల్



ప్రియతమ్



కోచ్ సురేష్‌కు అవార్డును అందిస్తున్న ట్రాఫిక్ ఎస్సై పవన్‌కుమార్

స్టేట్ క్యాడెట్‌లో చీరాల వాసుల ప్రతిభ

చీరాల, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : ఏపీ 5వ స్టేట్ క్యాడెట్ సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో చీరాలకు చెందిన క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. తెనాలిలో 2,3 తేదీల్లో జరిగిన ఈ పోటీల్లో లియో క్రిష్ కాంస్యం, దివ్య, శాన్వి రజతపతకం, కాష్‌రెడ్డి బంగారు, వెండి , వైభవ్, రాహుల్ రజిత , భాస్కర్ బంగారు, షేక్ బాజీ బంగారు, మహేష్‌బాబు బంగారు పతకం, సుభాని రజిత పతకాలు సాధించారు. శుక్రవారం స్థానిక ట్రాఫిక్ ఎస్సై పవన్‌కుమార్ క్రీడాకారులను, కోచ్ మల్లెల సురేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

వివాదాల సుడిలో ఆటోనగర్ స్థలం

సాల్వేషన్ ఆర్మీకి చెందినదిగా రికార్డులు

ఏడేళ్ల క్రితం ఆటోనగర్‌కు కేటాయింపు

అప్పుడే ఆ స్థలాలు తమవంటూ గిరిజనుల ఆందోళన

కోర్టులో ఆ భూముల వివాదం

గుంటూరు జిల్లా వాసులు కొనుగోలు చేసి నిర్మాణాలు

విచారణ చేస్తున్నామంటున్న రెవెన్యూ అధికారులు

చీరాల, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని ఈపూరుపాలెం వద్ద ఆటోనగర్‌కు కేటాయించిన 34 ఎకరాల భూమి పలు వివాదాలలో చిక్కుకొని ఉంది. నేటికీ ఆభూమి ప్రభుత్వ రికార్డుల్లో సాల్వేషన్ ఆర్మీకు చెందినట్లుగా ఉంది. చీరాల పట్టణంలో వేల సంఖ్యలో ఉన్న ఆటో మొబైల్ కార్మికులకు అప్పటి ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఏపీఐఐసీకి ఖాళీగా ఉన్న స్థలాన్ని అప్పగించి అభివృద్ధికి ప్రణాళిక చేశారు. అయితే ప్రారంభం రోజే పలువురు గిరిజనులు ఆభూమి తమదంటూ ఆందోళన చేశారు. కానీ అధికారులు పట్టించుకోకుండా నేలను చదును చేసి రహదారులు నిర్మించారు. అనంతరం వైసీపీ హయాంలో అప్పటి ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి ఆటోనగర్‌లో పూర్తి స్థాయిలో రహదారుల పనులు, విద్యుత్ స్తంభాలు వేయించారు. కానీ మిగతా పనులు పూర్తిగా నిలిచిపోయాయి.

కోర్టును ఆశ్రయించిన గిరిజనులు

2000 సంవత్సరంలోనే స్టూవర్టుపురంకు చెందిన గిరిజనులు ఆ భూమి తమదంటూ కోర్టును ఆశ్రయించారు. సుమారు 1970లో బ్రిటీషు వారు దొంగతనాలకు పాల్పడుతున్న వారిలో సత్ప్రవర్తన కలిగించేక్రమంలో పునరావసం క్రింద స్టూవర్టుపురంలో నివేశన స్థలాలు, ఉపాధి క్రమంలో సాగు చేసుకుని జీవించమని ఆటో నగర్‌లోని 34 ఎకరాల భూమిని అప్పగించినట్లు వారు చెప్పారు. అయితే వాటి పర్యవేక్షణ సాల్వేషన్ ఆర్మీ డిపార్ట్‌మెంట్‌కు అప్పగించడంతో రికార్డుల్లో సాల్వేషన్ ఆర్మీ భూములుగా ఉన్నట్లు చెబుతున్నారు.





గుంటూరుకు చెందిన వ్యక్తి కొనుగోలు చేసి చేపట్టిన నిర్మాణాలు (ఇన్‌సెట్లో) స్థలంలో అమర్చిన విద్యుత్ మీటరు

స్థలాల్లో ఇప్పటికే కొన్ని అమ్మకాలు

అయితే అటుఇటు కాకుండా నిలిచిపోయిన ఆటో నగర్ స్థలాల్లో కొన్ని ఇప్పటికే ఏపీఐఐసీ అమ్మకాలు చేసినట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే ఇటీవల గుంటూరు, మంగళగిరికి చెందిన కొందరు వ్యక్తులు భూమి పూజ చేసుకుని, విద్యుత్ మీటర్‌లు సైతం అమర్చుకుని కట్టుబడి ప్రారంభించారు. అయితే స్టూవర్టుపురంకు చెందిన కొందరు వ్యక్తులు నిర్మాణాలను అడ్డగించారు. భూములు తమవంటూ నిలదీశారు. దీంతో వారు నిర్మాణాలు నిలిపివేశారు. ఈక్రమంలో ఇప్పటికే రెవెన్యూ అధికారులు రెండు సార్లు స్థలాలపై చర్చలు నిర్వహించారు. మరి కొద్ది రోజుల్లో దీనిపై సరైన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

విచారణ చేస్తున్నాం

- గోపీకృష్ణ, తహసీల్దార్ చీరాల మండలం



భూమిలో ప్రస్తుతం ఏపీఐఐసీ వారు ఉన్నారు. రికార్డుల్లో సాల్వేషన్ ఆర్మీ వారు ఉన్నారు. భూమి వివాదం కోర్టులో ఉంది. దీనిపై విచారణ చేస్తున్నాం. అనంతరం నివేదిక తయారు చేసి ఉన్నతాధికారుల ద్వారా సమస్యను పరిష్కరిస్తాం

పేదలకు పట్టాభిషేకం

(5వ పేజీ తరువాయి)

గెలుచుకోవాలనుకున్నానన్నారు. ఏ సంఖ్యతో ఓడిపోయానో దానిపక్కన ఇంకో సున్నా ఉండేలా గెలవాలని లక్ష్యంగా పెట్టుకుని పనిచేసి అంతకుమించి సాధించానన్నారు. మొత్తం 26 రకాల సంక్షేమ కార్యక్రమాలతో నియోజకవర్గ ప్రజలకు గత ఐదేళ్ల నిరంతరాయంగా సేవలు అందించడంతో నన్ను గొప్పగా ఆశీర్వదించారన్నారు. రెండున్నర దశాబ్దాల కలగా మిగిలిపోయిన శాశ్వత ఇంటిపట్టాలను అందించాలని ఎన్నికల ప్రచారంలో ప్రజలు కోరారన్నారు. మూడు విడతలుగా ఇంటిపట్టాలను అందిస్తానని నాడు మాటిచ్చానని ఆ ప్రకారం మొదటి విడతగా మూడు వేల మందికిపైగా పట్టాలను పంపిణీ చేయిస్తున్నట్లు తెలిపారు. అటవీ, దేవదాయ, రైల్వే భూముల విషయంలో చిక్కుముడులున్నాయని, కొంత సమయం పట్టే అవకాశం ఉందన్నారు. మంత్రివర్గ ఆమోదం తీసుకుని మరీ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తున్నట్లు చెప్పారు. అవినీతికి తావు లేకుండా ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఓ యజ్ఞంగా చేపట్టామన్నారు. గత ఎన్నికల సందర్భంలో కుప్పం కన్నా మంగళగిరి వెనుకబడి ఉందని చంద్రబాబు హెచ్చరించగా కుప్పం కన్నా మంగళగిరిలో తనకు ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని ఆనాడు చెప్పానన్నారు. అయితే అప్పట్లో అందరూ ఎగతాళి చేశారని, భారీ మెజారిటీతో తనను చంద్రబాబు అభినందించారని చెప్పారు.

మెజార్టీ బలంతోనే..

నాకు ఎంత ఎక్కువ మెజారిటీ ఇస్తే అంత బలమొస్తుందని ఆనాడే చెప్పానని, మంగళగిరికి వంద పడకల ఆస్పత్రి కావాలని కేబినేట్‌లో అడిగితే ఎవరూ కాదనలేకపోయారన్నారు. లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి నిధులు అడిగినా ఎవ్వరూ కాదనలేదన్నారు. భూగర్భ డ్రెయినేజీ, భూగర్భ గ్యాస్, భూగర్భ పైప్‌లైన్లు చివరకు భూగర్భ కరెంట్ పనులు వచ్చే రెండు నెలల్లో ప్రారంభిస్తామని లోకేశ్ తెలిపారు. వంద పడకల ఆస్పత్రికి 13న శంకుస్థాపన చేస్తామన్నారు. మంగళగిరిలో పార్కులు, చెరువుల అభివృద్ధితోపాటు కల్యాణమండపాలు, జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు, చేనేత పార్కు, చేనేత క్లస్టర్లకు సంబంధించి నేనిచ్చిన ప్రతీ హామీలను ఆచరణలో చేసి చూపిస్తానని తెలిపారు.

రూ.కోట్లు కొట్టేసినా..కేసులతో సరి

(5వ పేజీ తరువాయి)

నగదు ఇచ్చారో కూడా అంతుబట్టని విషయం. ఒక్క ఉదాహరణ చూస్తే, పేదల సొమ్ము ఎంత అప్పనంగా దోచిపెట్టారనేది అర్థమవుతుంది. తెనాలిలో పెదరావూరు, శిరిపురం లేఔట్లలో ఇళ్ల నిర్మిస్తున్న ఓ కాంట్రాక్టర్‌కు ఒకేసారి రూ.55 లక్షలు అడ్వాన్స్‌గా చెల్లించేశారు. అయితే ఆయనకు అప్పగించిన రెండింటిలో ఒక బ్లాక్ కింద లబ్ధిదారులు రూ.25 లక్షలు, రెండో బ్లాక్ కింద రూ.18 లక్షలు చెల్లించారు. కాంట్రాక్టర్‌కు లెక్కాపత్రం లేకుండా రూ.55 లక్షలు ముందస్తుగా ఇచ్చేశారు. కానీ అతను ఇళ్ల నిర్మాణమే చేయలేదు. లబ్ధిదారుల నుంచి వసూలు చేసిన సొమ్ముతో పాటు అదనంగా ఇచ్చిన నగదును ఇంతవరకు రికవరీ చేయలేదు. ఇదే తరహాలో మరో ఐదుగురు కాంట్రాక్టర్ల పరిస్థితి ఉన్నా అధికారులు చర్యలు సున్నానే. ఈ ఒక్క పట్టణ పరిధిలోనే రూ.3.5 కోట్లు కాంట్రాక్టర్‌లకు అప్పనంగా ఇచ్చేశారు. వీరిలో కొందరు పనులు చేస్తే, మరికొందరు అసలు పత్తాలేకుండా పోయిన పరిస్థితి ఉంది.

రాక్రీట్ సంస్థ దోపిడీపై చర్యలు లేనట్టేనా

గుంటూరు నగరం, పేరేచర్ల వంటి మరికొన్ని లేఔట్లలో అప్పటి వైసీపీ ఎమ్మె ల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి బంధువులకు చెందినదిగా చెప్పుకొచ్చిన రాక్రీట్ అనే సంస్థకు 5,452 ఇళ్ల నిర్మాణాన్ని వైసీపీ సర్కారు అప్పగించింది. అయితే ఇళ్ల నిర్మాణాలు చేయకపోవడంతో అప్పటి గుంటూరు కలెక్టరు హెచ్చరించడంతో పాటు డబ్బు తిరిగి చెల్లించకుంటే కటకటాల వనక్కు నెడతామని హెచ్చరించారు. అంటే పేదల ఇళ్ల పేరిట ఆ సంస్థ దోపిడీ ఏమేర ఉందనేది అర్థమవుతుంది. వైసీ పీ హయాంలోనే కలెక్టర్ సీరియస్ అయి తే, కూటమి ప్రభుత్వం వచ్చాక చర్యలు లేకపోవడం విస్తు కలిగిస్తుందని లబ్ధిదారు లు అంటున్నారు. ఒక్కో లబ్ధిదారు నుంచి రూ.50 వేలు, రూ.60 వేలు, రూ.70 వేలు వంతున 4,321 ఇళ్లకు రూ.26.4 కోట్లను ఆ సంస్థ చేతిలోపెట్టారు. అయితే ఆ సంస్థ కేవలం 1131 ఇళ్ల మాత్రమే నిర్మించగా, మరో వెయ్యి వరకు వివిధ దశల్లో ఉన్నా యి. ఎక్కువ శాతం పునాదుల దశలోనే ఆగిపోయాయి. అయినా రూ.26.4 కోట్లలో ఎంత రికవరీ చెయ్యాలనే లెక్కలు కాగితాలకే పరిమితమయ్యాయి. ఇదే తరహాలో చాలా మండల కేంద్రాల్లోనూ స్థానిక వైసీపీ నేతలకు కాంట్రాక్టర్ ముసుగు కప్పి అప్పట్లో జనం సొమ్ము దోచిపెట్టారు.


వచ్చే విద్యాసంవత్సరం నుంచి తల్లికి వందనం అమలు

విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, ఏప్రిల్4(ఆంధ్రజ్యోతి): వచ్చే విద్యాసంవత్సరం నుంచి తల్లికి వందనం పథకం అమలు చేస్తామని, ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంత మందికి 15 వేల రూపాయలు చొప్పున అందిస్తామని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అద్దంకి పట్టణంలోని ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఇటీవల 8,9 తరగతులు చదువుతున్న సుమారు 225 మంది విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ చేయగా, 6,7 తరగతులు చదువుతున్న 309 మందికి అసిస్ట్ సహకారంతో శుక్రవారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకొని తల్లిదండ్రులకు, చదివిన పాఠశాలకు పేరు తీసుకు రావాలని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని హైస్కూళ్లలో చదువుతున్న అందరు విద్యార్థినులకు విడతల వారీగా సైకిళ్లు పంపిణీ చేస్తామన్నారు. అనంతరం మంత్రి విద్యార్థినులతో మాట్లాడారు. ఆయనతో కరచాలనం చేసేందుకు విద్యార్థినులు ఉత్సాహం చూపారు. మంత్రి పాఠశాల ప్రాంగణానికి వచ్చినప్పుడు విద్యార్థినులందరూ సైకిల్ బెల్స్ మోగించి కేరింతలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జడ్పీ సీఈవో చిరంజీవి, అసిస్ట్ అసోసియేట్ డైరెక్టర్ వైష్ణవి, తహసీల్దార్ శ్రీచరణ్, ఎంపీడీవో శింగయ్య, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, ఎంఈవో -2 సుధాకరరావు, హెచ్‌ఎం కటకం శ్రీనివాసరావు, 11,12 వార్డుల కౌన్సిలర్‌లు రంగిశెట్టి సుభాషిణి లహరి, అత్తులూరి రమేష్ పాల్గొన్నారు.



విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న మంత్రి రవికుమార్



సూర్యాస్తమయం సువర్ణమయం

సూర్యాస్తమయం సమయంలో ఆకాశం ఒక్కసారిగా బంగారు వర్ణంలోకి మారింది. శుక్రవారం చీకటి పడే సమయంలో 7 గంటలకు ఆకాశం ఒక్క సారిగా సువర్ణం సంతరించుకుంది. అద్దంకి పట్టణానికి సమీపంలో గుండ్లకమ్మ నది వద్ద ఈ దృశ్యం కనువిందు చేసింది.

- ఆంధ్రజ్యోతి, అద్దంకి

నామినేటెడ్ జాతర

(5వ పేజీ తరువాయి)

అభినందనలు తెలిపారు.

వరించిన పదవులు

బాపట్ల జిల్లా పరిధిలోని వేమూరు ఏఎంసీ చైర్మన్ పదవి అమృతలూరుకు చెందిన మాజీ ఎంపీపీ గొట్టిపాటి జయవెంకటపూర్ణకుమారిని వరించింది. రేపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి మత్తి అనురాధ(జనసేన)కు దక్కింది. కూచినపూడి ఏఎంసీ చైర్మన్ పదవి నిజాంపట్నం మండల టీడీపీ అధ్యక్షుడైన ఓగిబోయిన వెంకటయాదవ్(బీసీ)ను వరించింది. పర్చూరు ఏఎంసీ గుంజి వెంకట్రావు(బీసీ), చీరాల మార్కెట్ కమిటీ చైర్మన్ కౌతారపు జనార్దన్‌రావు(బీసీ), అద్దంకి నియోజకవర్గ పరిధిలోని సంతమాగులూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి తేలప్రోలు రమేష్‌లను వరించింది.

- ప్రపంచంలోనే పసుపునకు ప్రసిద్ధి చెందిన దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఉన్నం ఝాన్సీరాణి నియమితులయ్యారు. టీడీపీలో వివిధ హోదాల్లో కొనసాగిన ఝాన్సీ సేవలను గుర్తించిన అధిష్ఠానం యార్డుచైర్మన్‌గా అవకాశం కల్పించింది.


- పల్నాడు జిల్లా పరిధిలోని రొంపిచర్ల మార్కెట్ యార్డు చైర్మన్‌గా కొనకంచివారిపాలెం గ్రామానికి చెందిన మొండితోక రాణి నియమితులయ్యారు. ఈపూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి జరపల రాములుభాయ్‌ను వరించింది. వినుకొండ మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని నూజెండ్ల మండలం తలార్లపల్లి గ్రామానికి చెందిన మీసాల మురళీకృష్ణయాదవ్‌ను వరించింది.

బాల్య వివాహాలు చట్టారీత్యా నేరం

చినగంజాం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని చినగంజాం గ్రామ సర్పంచ్ రాయని ఆత్మారావు అన్నారు. స్థానిక ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలికల వసతిగృహంలోని శుక్రవారం బాల్య వివాహాలపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే బాలికలకు వివాహం చేయాలని సర్పంచ్ సూచించారు. బాల్య వివాహాల వలన కలిగే అనర్థాల గురించి అంగన్‌వాడీ కార్యకర్తలు వివరించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అంజయ్య, మహిళా సంరక్షణ కార్యదర్శి ఎన్.మీనాక్షి, అంగన్‌వాడీ కార్యకర్తలు వి.విజయలక్ష్మి, సుజాత, వెంకటసుబ్బమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి పండుగకు ఏర్పాట్లు

మార్టూరు, ఏప్రిల్4(ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని ఆదివారం మండలంలోని రామాలయాల వద్ద భక్తులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.అందుకు సంబంధించి దేవాలయాల వద్ద సీతారాముల కల్యాణం నిర్వహించడానికి కమిటీ సభ్యులు పూజా కార్యక్రమాల పనులు చేస్తున్నారు.ముఖ్యంగా వేసవి కావడంతో స్వామి వారి కల్యాణం లో దంపతులు పీటలపై కూర్చునేందుకు అనువుగా శుక్రవారం తాటాకు పందిళ్లను ఏర్పాటుచేశారు. ఏటా దాదాపుగా 25 మంది దంపతులు స్వామి వారి కల్యాణంలో పీటలపై కూర్చోవడం రాజుగారిపాలెం లో ఆనవాయితీ గా ఉండటం విశేషం



సీతారాముల కల్యాణం కోసం వేసిన చలువ పందిరి

విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా కార్యదర్శిగా వీర సుందరాచారి

అద్దంకిటౌన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): బాపట్ల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం సమావేశం అద్దంకిలోని విజయలక్ష్మి హాల్ సమీపంలోని అడితీల వద్ద శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆళ్లగడ్డ సుందరాచారి , గౌరవ సలహాదారుడుగా గొళ్లపాటి శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షుడిగా కొండమూది రమేష్, కార్యదర్శిగా గుండెమెడ వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొండపర్తి రాజశేఖర్, నాయకులు పొన్నపల్లి మల్లికార్జున, బొప్పుడి వీరప్పయ్యచారి, ఎం. వీ రాస్వామి తదితరులు పాల్గొన్నారు.



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

120 మందికి ఉచిత కంటి పరీక్షలు

అద్దంకిటౌన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక గీతామందిర్ ఆవరణంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో డాక్టర్ పూర్ణిమ బృందం 120 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.వారిలో 50 మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించారు. వీరికి వినుకొండ డాక్టర్ దస్తగిరికి చెందిన వెన్నెల నేత్రాలయంలో ఉచితంగా శుక్లం ఆపరేషన్ చేస్తామని తెలిపారు. అందులో భాగంగా పది మందిని ఆపరేషన్ కోసం వైద్యశాలకు తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళి సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

షడ్రక్‌బాబుకు నంది పురస్కారం

పంగులూరు, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): సీకేఎస్ ఫౌండేషన్ డైరెక్టర్, పంగులూరు వృద్ధుల ఆశ్రమ నిర్వాహకులు చందవరపు షడ్రక్‌బాబుకు నందిపురస్కారం లభించింది. సామాజిక సేవాకార్యక్రమాలకు గుర్తింపుగా ఈ పురస్కారానికి ఎంపికయిన షడ్రక్‌బాబు శుక్రవారం రాజమండ్రిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ద్వారా ఈ పురష్కారం అందుకున్నారు. షడ్రక్‌బాబును పలువురు అభినందించారు.



మంత్రి కందుల దుర్గేష్ నుంచి సత్కారం అందుకుంటున్న షడ్రక్‌బాబు

సాధారణ ప్రసవంతో సంపూర్ణ ఆరోగ్యం

చీరాల, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : గర్భిణులు సాధారణ కాన్పుకు సహకరించి సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని ఏరియా హాస్పిటల్ గైనిక్ వైద్యులు డాక్టర్ షణ్ముఖశ్రీ, డాక్టర్ లక్ష్మి అన్నారు. సూపరింటెండెంట్ డాక్టర్ సుభాషిణి ఆధ్వర్యంలో శుక్రవారం సాధారణ కాన్పుల ద్వారా ఆరోగ్యం అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు సూచించిన సమయం వరకు కాన్పుకు వైద్యం పొందుతూ వేచి ఉండటం వలన ఆనందంగా జీవిస్తారని వివరించారు. కార్యక్రమంలో వైద్యులు, మహిళలు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించేందుకే రీ సర్వే

చినగంజాం, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి) : భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే రీ సర్వే నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ జె.ప్రభాకరరావు అన్నారు. చినగంజాం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం రైతులకు రీ సర్వేపై జరిగిన అవగాహన గ్రామసభలో ఆయన మాట్లాడారు. తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు రీ సర్వేకి సహకరించాలని అన్నారు. సర్వే చేసే రోజు రైతలకు తెలియజేస్తామని, ఆ రోజు రైతులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. ఏమైనా తప్పులు ఉంటే తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయని ఆత్మారావు, గ్రామ రెవెన్యూ అధికారులు, వీఆర్‌వోలు, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రభాకరరావు

విలువలతో కూడిన విద్యను అందించాలి

మేదరమెట్ల, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు విలువలతోకూడిన విద్యను అందించాలని యర్రబాలెం సర్పంచ్ బలుమూరి నాగరాజు అన్నారు. శుక్రవారం ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవంలో నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలల్లో క్రమశిక్షణ, సేవా భావం నేర్పించాలన్నారు. ప్రభుత్వం నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తున్నందున అందరూ సద్వినియోగించుకోవాలన్నారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన విద్యా ర్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రాధానోపాధ్యాయులు మన్నెం శ్రీనివాసరావు, రిటైర్డ్ హెచ్‌ఎం లక్ష్మణరావు, పాఠశాల ఉపాధ్యాయిని సిహెచ్ శ్రీలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

అవీ..ఇవీ


రీ సర్వేపై నిర్వహించిన గ్రామసభలో సూచనలిస్తున్న తహసీల్దార్ సింగారావు

నేటి నుంచి గ్రామాలలో రీ సర్వే

పంగులూరు, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి):మండలంలోని బూదవాడ, కొండమూరు గ్రామాలలో శనివారం నుంచి రీ సర్వే ప్రక్రియ ప్రారంభించనున్నట్లు మండల తహసీల్దార్ పి.సింగారావు అన్నారు. రీ సర్వే జరుగనున్న కొండమూరు, బూదవాడ గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ నెల 5వ తేదీ నుంచి రెండు గ్రామాలలో ప్రభుత్వ భూములకు సంబంధించిన రీ సర్వే నిర్వహిస్తామన్నారు. 20వ తేదీ నుంచి పట్టాభూములకు సంబంధించిన రీ సర్వే ప్రారంభం అవుతుందని తెలిపారు. రైతుల భూ హక్కు పత్రాలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. రీ సర్వే ప్రక్రియ పూర్తి చేసేందుకు నియమించిన రెవెన్యూ అధికారుల బృందాలకు రైతులు తమ సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో డీటీ శ్రీనివాసరావు, ఆర్ఐ శ్వేత, మండల సర్వేయర్ సురేష్, వీఆర్వోలు, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.


విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న జీఎస్ఆర్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు

విద్యార్థులకు చేతిరాత పోటీలు

అద్దంకిటౌన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): అద్దంకి పట్టణ, మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలోని 1వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్థానిక కాకానిపాలెంలోని ప్రాథమిక పాఠశాలలో జీఎస్ఆర్ హ్యాండ్ రైటింగ్ అండ్ స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం చేతిరాత పోటీలు నిర్వహించారు. 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలైన విద్యార్థులకు తరగతుల వారీగా బహుమతులను, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోచింగ్ సెంటర్ డైరెక్టర్ జి. రమేష్, అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మన్నం త్రిమూర్తులు, హెచ్ఎం కేవీ శ్రీనివాసరావు, జ్యోతి చంద్రమౌళి, సందిరెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


వీర్ల గంగమ్మ దేవాలయాన్ని పరిశీలించి వివరాలు నమోదు చేస్తున్న సీఐ వెంకట్రావు

వీర్లగంగమ్మ తిరునాళ్లకు ప్రత్యేక బందోబస్తు

బల్లికురవ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలో ప్రసిద్ధ వీర్ల గంగమ్మ తల్లి దేవాలయ వార్షిక తిరునాళ్ల ఈ నెల 12 జరగనుంది. తిరునాళ్ల ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని సంతమాగులూరు సర్కిల్ సీఐ వెంకట్రావు తెలిపారు. శుక్రవారం వీర్ల గంగమ్మ దేవాలయాన్ని, దేవాలయం నలు వైపులా ఉన్న స్థలాన్ని పరిశీలించారు. విద్యుత్ ప్రభలకు ఎక్కడ అనుమతులు ఇవ్వాలి, వాహనాల పార్కింగ్ ఎక్కడ ఏర్పాటు చేయాలని అని పూర్తిగా పరిశీలన చేస్తున్నామని తెలిపారు. పోలీసు సిబ్బంది ఎంత మంది అవసరమో ఉన్నతాధికార్లకు తెలియజేస్తామని సీఐ తెలిపారు. ఈ పరిశీలనలో ఎస్ఐ జీవీ చౌదరి పాల్గొన్నారు.


మార్టూరులో పెద్ద అండర్‌పాస్ వద్ద పూర్తయిన పబ్లిక్ టాయ్‌లెట్లు

మార్టూరు సెంటర్లో పబ్లిక్ టాయ్‌లెట్ల నిర్మాణం

మార్టూరు, ఏప్రిల్4 (ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు మార్టూరు సెంటర్లో పబ్లిక్ టాయ్‌లెట్ల నిర్మాణం పూర్తయ్యింది.కొన్ని సంవత్సరాల నుంచి పబ్లిక్ టాయ్‌లెట్ల నిర్మాణం చేపట్టాలని పలుసార్లు అధికారుల దృష్టికి వివిధ సంఘాల వారు వినతి పత్రాలు రూపంలో తీసుకువెళ్లారు. కాని నిర్మాణంపై అధికారులు దృష్టిపెట్టలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబ శివరావు పబ్లిక్ టాయ్‌లెట్ల నిర్మాణం చేపట్టాలని గ్రామ పంచాయతీ అధికారులకు సూచనలు చేశారు. దాంతో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఈవో తన్నీరు శ్రీనివాసరావు పర్యవేక్షణలో సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో పెద్ద అండర్‌పాస్ వద్ద పబ్లిక్ టాయ్‌లెట్ల నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేయించారు. పురుషులకు,మహిళలకు వేర్వేరుగా నిర్మాణం చేశారు. త్వరలో వాటిని ప్రారంభిస్తారని, శుభ్రత కోసం గ్రామ పంచాయతీ ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటుందని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

పూర్తికాని టిడ్కో ఇళ్ల నిర్మాణం

బ్యాంక్‌ల నుంచి రుణం చెల్లించమని ఒత్తిడి
లబ్ధిదారుల లబోదిబో
మంత్రి రవికుమార్‌కు ఫిర్యాదు

అద్దంకి, ఏప్రిల్4(ఆంధ్రజ్యోతి):టిడ్కో ఇళ్ల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు... కేటాయింపు జరగలేదు... అయితే బ్యాంక్ నుంచి తీసుకున్న రుణం చెల్లించాలని ఒత్తిడి చేస్తుండటంతో లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. అద్దంకి పట్టణంలోని సుమారు 863 మందికి శింగరకొండ సమీపంలో టిడ్కో ఇళ్ల నిర్మాణం గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభమయ్యింది. అత్యధిక శాతం పనులు పూర్తయినప్పటికి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తిగా గాలికి వదిలేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నప్పటికీ ఇంకా పనులు ప్రారంభం కాలేదు. దీంతో గత ఐదారు సంవత్సరాలుగా లబ్ధిదారులు అద్దె ఇళ్లలోనే నివాసం ఉంటున్నారు.


అద్దంకి సమీపంలో ఇంకా పూర్తి కాని టిడ్కో ఇళ్లు

ఇళ్ల నిర్మాణ సమయంలో లబ్ధిదారులకు బ్యాంక్ రుణం మంజూరు చేయించారు. ఇళ్ల అద్దె చెల్లించే బదులు బ్యాంక్ రుణం నెల వారీ కిస్తీలు చెల్లిస్తే సరిపోతుందని అధికారులు చెప్పటంతో సంతోషించారు. అయితే ఇంకా టిడ్కో ఇళ్ల పూర్తి కాకపోవటం తో లబ్ధిదారులకు కేటాయింపు జరగలేదు. కానీ బ్యాంక్‌ల నుంచి తీసుకున్న రుణాలు చెల్లించాలని వారిపై ఒత్తిడి పెరిగింది. మహిళలను అని కూడా చూడకుండా బ్యాంక్ అధికారులు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని పలువురు లబ్ధిదారులు శుక్రవారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకు వచ్చారు. ఒక వైపు ఇంటి అద్దె చెల్లించుకుంటూ, టిడ్కో ఇంటి రుణం ఎలా చెల్లించాలని మంత్రి ఎదుట కొమ్మినేని అన్నపూర్ణ అనే మహిళ వాపోయింది.

రుణాల చెల్లింపు వాయిదా వేయాలి



టిడ్కో ఇంటికి బ్యాంక్ నుంచి రుణం ఇప్పించారు. ఇళ్లు పూర్తయి నివాసం ఉంటే అద్దె ఇంటిలో అద్దె చెల్లించే బదులు బ్యాంక్‌లో రుణం నెలవారీ చెల్లించుకునే వీలుంటుంది. అలా కాకుండా అద్దె ఇంటిలో ఉంటూ అద్దెతో పాటు టిడ్కో ఇంటి రుణం చెల్లించమంటే ఎక్కడ నుంచి తెచ్చి చెల్లించాలి. బ్యాంక్ అధికారులు ఫోన్ చేసి మహిళ అని కూడా చూడకుండా ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తయ్యే వరకు బ్యాంక్ రుణం చెల్లింపు వాయిదా వేయాలి.

- కొమ్మినేని అన్నపూర్ణ, 4 వ వార్డు, అద్దంకి

సంతమాగులూరు, చీరాల, పర్చూరు
ఏఎంసీ చైర్మన్ల నియామకం

బాపట్ల జిల్లా పరిధిలోని మూడు ఏఎంసీలకు టీడీపీ ప్రభుత్వం చైర్మన్లను ప్రకటించింది. సంతమాగూలూరు ఏఎంసీ చైర్మన్‌గా సంతమాగులూరు మండలం కుందుర్తికి చెందిన తేలప్రోలు రమేష్, చీరాల ఏఎంసీ చైర్మన్‌గా స్థానిక బీసీ నేత కౌతవరపు జనార్ధనరావు, పర్చూరు ఏఎంసీ చైర్మన్‌గా ఇంకొల్లు మాజీ జడ్పీటీసీ సభ్యుడు గుంజి వెంకట్రావును నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

సంతమాగులూరు ఏఎంసీ చైర్మన్‌గా రమేష్


తేలప్రోలు రమేష్

సంతమాగులూరు(అద్దంకి), ఏప్రిల్4(ఆంధ్రజ్యోతి): సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తేలప్రోలు రమేష్‌ను నియమించారు. సంతమాగులూరు మండలం కుందుర్తికి చెందిన తేలప్రోలు రమేష్ ప్రస్తుతం టీడీపీ జిల్లా అధికార ప్రతినిధిగా, క్లస్టర్ ఇన్‌చార్జిగా ఉన్నారు. గొట్టిపాటి రవికుమార్ అనుచరుడు గా కొనసాగుతున్న రమేష్ మండలంలో టీడీపీ పటిష్టతకు కృషి చేస్తున్నారు. మండలంలో ముఖ్య నాయకులలో ఒకరిగా నిలిచారు. గతంలో సంతమాగులూరు మార్కెట్ కమిటీ పరిధిలో సంతమాగులూరు, బల్లికురవ, మార్టూరు, యద్దనపూడి మండలాలు ఉండగా కార్యాలయం మాత్రం మార్టూరులో ఉండేది. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గాల పరిధి ప్రామాణికంగా తీసుకోవటంతో మార్టూరు, యద్దనపూడి పర్చూరు పరిధిలోకి చేరాయి. సంతమాగులూరు, బల్లికురవ మండలాలను కలిపి సంతమాగులూరు మార్కెట్ కమిటీగా ఏర్పాటు చేసి కార్యాలయాన్ని సంతమాగులూరు మండలం పుట్టావారిపాలెం అడ్డరోడ్డు వద్ద ఏర్పాటు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో తొలుత ఎస్సీ మహిళ, ఆ తరువాతబీసీ మహిళకు రిజర్వు అయ్యింది. ప్రస్తుతం జనరల్‌కు కేటాయించటంతో టీడీపీలో చురుకైన నాయకుడుగా ఉన్న తేలప్రోలు రమేష్‌ను మంత్రి గొట్టిపాటి రవికుమార్ సిఫార్సు మేరకు నియమించారు.

రైతుల సంక్షేమానికి కృషి
-తేలప్రోలు రమేష్

పూర్తి వ్యవసాయ ఆధారిత ప్రాంతంగా బల్లికురవ, సంతమాగులూరు మండలాలలో రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని నూతనంగా సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన తేలప్రోలు రమేష్ అన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించేందుకు మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో అవసరమైన విధంగా ఏర్పాటు చేయాలన్నారు. తన నియామకానికి కృషి చేసిన విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

చీరాల ఏఎంసీ చైర్మన్‌గా కౌతవరపు

● బీసీలకు పెద్ద పీట వేసిన టీడీపీ ప్రభుత్వం


కౌతవరపు జనార్ధన్‌రావు

చీరాల, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : చీరాల ఏఎంసీ చైర్మన్‌గా టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు కౌతవరపు జనార్దన్‌రావు ఎంపికయ్యారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 10 నెలల్లోనే ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ఆశీస్సులతో ఆ బాధ్యతలు కౌతవరపు జనార్దనరావుకు అప్పగించింది. గతంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన జంజనం శ్రీనివాసరావు ఆ పదవిని అలంకరించగా, చాలా కాలం తరువాత ఆ పదవి జనార్దనరావుకు అందడంతో కూటమి బీసీలకు పెద్ద పీట వేసినట్లుగా విశ్లేషకులు చెబుతున్నారు. జనార్దన్‌రావు నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

పర్చూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గుంజి వెంకట్రావు



పర్చూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : పర్చూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇంకొల్లు మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు గుంజి వెంట్రావు ను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చింది. ఇంకొల్లు మండలం పావులూరు గ్రామానికి చెందిన గుంజి వెంకట్రావు, రాష్ట్ర బీసీసెల్ అధికార ప్రతినిధిగా ఉన్నారు. అయితే పర్చూరు ఏఎంసీ చైర్మన్ పదవి నియామక విషయంలో తొలినుంచి కొంత ఉత్కంఠ నెలకొంది. చివరి క్షణం వరకు పదవి తమకే వస్తుందని యద్దనపూడి, మార్టూరు, పర్చూరుకు చెందిన కొందరు నాయకులు ఎంతో ఆశగా ఎదురు చూశారు. అయితే వివిధ సమీకరణాల నేపథ్యంలో ఇంకొల్లు మండల మాజీ జెడ్పీటీసీ సభ్యులు గుంజి వెంకట్రావు పేరును ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫారసు చేయటంతో పార్టీ అధిష్ఠానం ఆమోదించింది. దీనిపై పలుకోణాల్లో విచారించిన అనంతరం వెంకట్రావును చైర్మన్‌గా ప్రకటించింది.

టిప్పర్‌లు ఢీ కొని విరిగిన విద్యుత్ స్తంభాలు

నాలుగు రోజులుగా నిలిచిన సరఫరా
ఎండుతున్న పంటలు
మంత్రి రవికుమార్ దృష్టికి తీసుకు వచ్చిన రైతులు
నష్టం వసూలుతో పాటు కేసు నమోదు చేయాలని ఆదేశం

అద్దంకి, ఏప్రిల్4(ఆంధ్రజ్యోతి): రోడ్డు నిర్మాణానికి గ్రావెల్ తరలించే టిప్పర్‌లు ఢీ కొని విద్యుత్ స్తంభాలు విరిగి పోవటంతో 4రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోయి పంటలు ఎండుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని కొటికలపూడి మీదుగా విజయవాడ-బెంగళూరు


కొటికలపూడి పొలాల్లో విరిగిపోయిన విద్యుత్ స్తంభాలు, పడి పోయిన ట్రాన్స్‌ఫార్మర్

హైవే నిర్మాణానికి టిప్పర్‌లు గ్రావెల్ తరలిస్తున్నాయి. ఈ నేపథ్యంలో టిప్పర్ ఢీ కొని నాలుగు రోజుల క్రితం విద్యుత్ స్తంభాలు విరిగాయి. ట్రాన్స్‌ఫార్మర్ కూడా పడిపోయింది. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గతంలో కూడా ఇదే విధంగా విద్యుత్ స్తంభాలు విరిగాయని సర్పంచ్ పూనాటి విక్రమ్ ఆధ్వర్యంలో రైతులు శుక్రవారం విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన మంత్రి రవికుమార్ అక్కడే ఉన్న విద్యుత్ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు, సీఐ సుబ్బరాజులతో అక్కడికక్కడే రవికుమార్ మాట్లాడారు. వెంటనే సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేయటంతో పాటు వాళ్ల నుంచే నష్టం వసూలు చేసి విద్యుత్‌శాఖకు జమచేయించాలన్నారు.

ముఖాముఖి

వేసవిలో ఉపాధి పనులకు శ్రీకారం



చీరాల, మార్చి 4 ఏప్రిల్ (ఆంధ్రజ్యోతి) : ఈ వేసవిలో ఉపాధి కార్మికులకు ఉపాధి హామీ పథకం ద్వారా కల్పించే పనులకు సంబంధించి అధికారులు ప్రత్యేక ప్రణాళి సిద్ధం చేస్తున్నారు. వేసవి సమస్యలు తలెత్తకుండా, ఉపాధి కల్పిస్తూనే తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈక్రమంలోనే పనుల వద్ద ఎండ తాకిడి లేకుండా షామియానా, తాగునీరు, ప్రథమ చికిత్సకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో ఏపీవో గర్నెపూడి దాసు ఆంధ్రజ్యోతితో ముఖాముఖి నిర్వహించారు.

ప్రశ్న : వేసవికు సంబంధించి చేసిన ప్రణాళిక ఏమిటి ?

జవాబు : ఏప్రిల్ మొదటి త్రైమాసికం సందర్భంగా ఎండల ప్రభావం కచ్చితంగా ఉంటుంది. ఈక్రమంలో పశువులకు నీటి తొట్టెలు, సేద్యపు నీటి కుంటలు, పంట కాలువలను పునరుద్ధరించడం, చెరువులు, కుంటలు సమగ్రంగా అభివృద్ధి పరచడం వంటి చేస్తాం. ఉపాధి కార్మికులకు దినసరి వేతనం రూ.300 కల్పించేలా ప్రణాళిక సిద్ధం చేశాం.

ప్రశ్న : నియోజకవర్గంలో ఎంత మేరకు పనులకు అంచనా వేశారు ?

జవాబు : వేటపాలెంలో ఇప్పటికే 2.22 లక్షల పనులకు అంచనా వేశాము. అందుకు సుమారు రూ.6.66 కోట్లు, చీరాల 2.30లక్షలు పనులు గుర్తించగా రూ. 7.50 కోట్లకు అంచనాలను సిద్ధం చేసి అధికారులకు పంపుతున్నాం.

ప్రశ్న : గతంతో పోలిస్తే నిర్వహణలో ఏమైనా మార్పులు జరిగాయా ?

జవాబు : గతంకంటే ఇప్పుడు కొన్ని సాంకేతిక పరమైన ఆధునికీకరణ జరిగింది. మస్టర్‌లకు ఎన్ఎంఎంఎస్ యాప్‌ను అందుబాటులో ఉంచాము. కార్మికులు 6-9 గంటల మధ్యలోనే మస్టర్ వేయాలి.

ప్రశ్న : మినీ గోకులాలు ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి ?

జవాబు : వేటపాలెంకు 43 మంజూరు కాగా 17 వివిధ దశల్లో ఉన్నాయి. చీరాల పరిధిలో 26 మంజూరు కాగా 7 పెండింగ్‌లో ఉన్నాయి.


చీరాల ప్రభుత్వ వైద్యశాలలో అపస్మారక స్థితిలో ఉన్న షేక్ తార

భార్యపై కత్తితో దాడి

● పోలీసుల అదుపులో భర్త

చీరాల, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : భార్యపై చెట్లు నరికే కత్తితో దాడికి పాల్పడ్డాడు భర్త. ఈఘటన శుక్రవారం ఈపూరుపాలెం పంచాయతీ రజకబజార్‌లో చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన షేక్ మస్తాన్, తార ఇరువురు దంపతులు. వీరికి ఇద్దరు సంతానం. మస్తాన్ వడ్ల కాటాపని చేస్తుంటాడు. ఈక్రమంలో మద్యానికి బానిసగా మారిన మస్తాన్ భార్య తారను అనుమానించి గొడవ పడ్డాడు. ఇంట్లోనే ఆమెను నిర్బంధించి ఇంటిలో గడియ పెట్టి కత్తితో శరీరంపై నాలుగు చోట్ల క్రూరంగా నరికాడు. దీంతో భయాందోళన చెందిన బాధితురాలు భర్త నుంచి తప్పించుకుని బయటకు పరుగుదీసి రోడ్డుపై కుప్ప కూలింది. దీంతో స్థానికులు అక్కడికి చేరుకుని సమాచారాన్ని ఈపూరుపాలెం పోలీసులకు అందజేశారు. వెంటనే భర్తను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. బాధితురాలు తార ప్రస్తుతం చీరాల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతోంది.



మోటార్‌బైక్ ఢీ కొని మహిళ మృతి


కోటేశ్వరమ్మ మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై ఖాదర్‌బాషా

అద్దంకి, ఏప్రిల్4(ఆంధ్రజ్యోతి): గేదెలను ఇంటికి తోలుకొని వెళ్తున్న మహిళను మోటార్‌బైక్ ఢీ కొనటంతో మహిళ మృతి చెందింది. స్థానికుల కథనం మేరకు అద్దంకి మండలంలోని కొటికలపూడి పంచాయతీ పరిధి వేణుగోపాలపురం కు చెందిన మోరబోయిన కోటేశ్వరమ్మ(54) శుక్రవారం సాయంత్రం చీకటి పడే సమయంలో పొలం నుంచి గేదెలను తోలుకొని పార్వతీపురం వైపు నుంచి ఇంటికి వెళ్తుండగా తాళ్లూరు మండలం రజానగరంకు చెందిన మురళీకృష్ణ మోటార్‌బైక్‌పై వెళ్తూ వెనుక నుంచి ఢీ కొట్టాడు. దీంతో తీవ్ర గాయాలైన కోటేశ్వరమ్మ, మోటార్ వాహనచోదకుడు మురళీకృష్ణ లను 108 వాహనం లో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకు వచ్చారు. వైద్యులు పరీక్షించి కోటేశ్వరమ్మ మృతి చెందినట్లు తెలిపారు. కోటేశ్వరమ్మకు భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఎస్సై ఖాదర్‌బాషా మృతదేహాన్ని పరిశీలించి వివరాలు నమోదు చేశారు.

సుధాకరబాబుకు పీహెచ్‌డీ

చీరాల, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : స్థానిక జాన్‌పేటకు చెందిన డాక్టర్ చెల్లి సుధాకరబాబు పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. తమిళనాడులోని భారత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్‌కు కెమిస్ట్రీలో వినూత్న ఆవిష్కరణ నిర్వహించి సమర్పించారు. ఈక్రమంలో శుక్రవారం 45వ స్నాతకోత్సవం సందర్భంగా ఆయనకు పట్టా అందజేశారు. దీనిపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

అర్హులకు నివేశన స్థలాలు కేటాయించాలి

మండల పరిధిలోని అర్హులైన నిరుపేదలకు నివేశన స్థలాలు కేటాయించాలని సీపీఎం నాయకులు ఎన్. బాబురావు డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్పరెడ్డి, లక్ష్మి, శ్రావణి, రవణమ్మ, బుల్లియ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలి

బల్లికురవ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచేలా సిబ్బంది పనిచేయాలని ఎంపీడీవో కె. కుసుమకుమారి సూచించారు. శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. గురువారం ఆంధ్రజ్యోతిలో మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణం మందు బాబులకు అడ్డాగా ఉందని ప్రచురితమైన కథనానికి ఎంపీడీవో స్పందించారు. ఈసందర్భంగా బల్లికురవ పంచాయతీ కార్యదర్శితో మాట్లాడుతూ చెత్త రిక్షాను వెంటనే ఏర్పాటు చేయాలని, కార్యాలయాలలో ఉన్న చెత్తను వెంటనే తొలగించాలని సూచించారు. అనంతరం ప్రభుత్వం చేపడుతున్న పలు రకాల సర్వేలపై ఎంపీడీవో సమీక్ష నిర్వహించారు. ఈవోపీఆర్డీ సుమతి పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank
ICICI బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : ల్యాండ్ మార్క్, రేస్ కోర్సు సర్కిల్, వడోదర - 390 007.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా - కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆవశ్యన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో ఏప్రిల్ 16 2025న, తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. ఇ-వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.inలో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: కర్నూలు	
027962019487	ఎ చంద్ర శేఖర్
శాఖ పేరు: హిందూపురం	
067262006589	అక్తర్ అస్మా
శాఖ పేరు: నంద్యాల	
068862004972	పల్లపు మనోహర్
శాఖ పేరు: కనిగిరి	
069862017816	మోతుకూరి కృష్ణ
శాఖ పేరు: విశాఖపట్నం- హెచ్ఎస్ఎల్	
126962002875	దినేష్ కుమార్ గుర్జార్
శాఖ పేరు: బోరంకి	
236862001951	తిరువీది కిషోర్
శాఖ పేరు: విశాఖపట్నం-అక్కయ్యపాలెం	
241162001214	రాజేశ్వరరావు బల్లా
శాఖ పేరు: నెల్లూరు-వేదాయపాలెం	
250362002613	చలమల వినోద్ కుమార్ రెడ్డి
250362002707	చలమల వినోద్ కుమార్ రెడ్డి
250362002709	చలమల వినోద్ కుమార్ రెడ్డి
250362002810	చలమల వినోద్ కుమార్ రెడ్డి
శాఖ పేరు: తెనాలి	
253162006827	నంబూరు విఎంబి నాగ ఫణీంద్ర

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: సత్తెనపల్లి	
285362000584	నెల్లూరి అలేఖ్య
శాఖ పేరు: [illegible]	
307262002722	ఐంజరాపు శ్రీను
శాఖ పేరు: జంగమేశ్వరపురం	
307362001310	మండలపు నరసింహారావు
307362001376	మండలపు నరసింహారావు
307362001967	మండలపు నరసింహారావు
శాఖ పేరు: పలమనేరు-ఆంధ్రప్రదేశ్	
363162002408	కె సురేష్
363162002423	కె సురేష్
శాఖ పేరు: పీలేరు	
375562002355	ఎం శైలజాకే
శాఖ పేరు: పుయ్యూరు-ఆంధ్రప్రదేశ్	
375962002424	ఇందుపల్లి లిఖిత చంద్రిక
శాఖ పేరు: గుంటూరు	
630762031656	బ్రహ్మయ్య కర్నాటి
శాఖ పేరు: నెల్లూరు	
631062022423	షేక్ యాస్మిన్ బాబు
631062022535	షేక్ యాస్మిన్ బాబు
631062022604	షేక్ యాస్మిన్ బాబు
శాఖ పేరు: ఏలూరు	
631362011494	పూసల సాయిప్రసన్న
శాఖ పేరు: కర్నూలు- సి క్యాంపు	

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
756762001649	షేక్ అబ్దుల్ రెహమాన్
756762002166	షేక్ అబ్దుల్ రెహమాన్
శాఖ పేరు: విశాఖపట్నం- సీలా నగర్	
789462000204	రేఖ తులసీరావు
శాఖ పేరు: బెంగళూరు-సజ్జాపూర్ వెల్త్	
194962000685	నాగిరెడ్డి రాజశేఖర రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్- శివం రోడ్	
236262001720	గరిగిపాటి ఫణి ప్రసన్న
శాఖ పేరు: హైదరాబాద్ బంజారాహిల్స్ 14	
236562002510	బోటిరెడ్డి నాగిరెడ్డి
శాఖ పేరు: కోదాడ, తెలంగాణ	
363362004881	మునగపాటి నరసింహారావు
శాఖ పేరు: హైదరాబాద్-విద్య నగర్	
568462000074	గరిగిపాటి ఫణి ప్రసన్న
శాఖ పేరు: హైదరాబాద్- కూకట్‌పల్లి	
631262037019	అలవాల దినేష్ రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్- ఐడిపి బొల్లారం రోడ్	
720462000870	బల్లెద మధుబాబు

తేదీ: 05.04.2025
ప్రదేశం: చిత్తూరు, గుంటూరు, అన్నమయ్య, కాకినాడ, ఏలూరు, కృష్ణా, కర్నూలు, నంద్యాల, పల్నాడు, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీ సత్యసాయి, విశాఖపట్నం, అనంతపురం, తూర్పు గోదావరి, కోదాడ, శ్రీకాకుళం
సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున